VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

★ 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. ▲ 193

విశాలాంధ్ర

706141

7 సంపుటి * విజయవాడ గురువారం మార్గశిరం 6-1880 [నవంబరు 27-1958] * సంచిక 246

ఉస్మానియా బిల్లుపై తీవ్రవిమర్శలు

హైద్రాబాద్, నవంబరు 26

ఆంధ్ర శాసనసభలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై రెండవనాటి చర్చలో అనేకమంది సభ్యులు బిల్లును తీవ్రంగా ఖండించారు. ఈ బిల్లును నిశితంగా విమర్శిస్తూ మాజీమంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి, వేముల సూర్యన్న, కమ్యూనిస్టు నాయకులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి మున్నగువారు ప్రసంగించారు.

ధేబర్ ఆరోపణలకు కేరళ ముఖ్యమంత్రి జవాబు

శ్రీ నంబూద్రిపాద్ లేఖ విడుదల

తిరువనంతపురం, నవంబరు 26

కేరళ ప్రభుత్వం అనుసరించే పద్ధతులపై కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధేబర్ చేసిన ఆరోపణలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు తాను ధేబర్‌కు వ్రాసిన లేఖను పత్రికలవారికి విడుదల చేశారు. కాంగ్రెసువారు రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలకే విరుద్ధంగా నడుస్తున్నారని ఆ లేఖలో విమర్శించారు.

బస్సుయజమానుల అభ్యంతరాలు విన్న మీదట నేతుదినిర్ణయం

బస్సురవాణా జాతీయకరణ సమస్యపై శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

చైనా సాధిస్తున్న విజయాలకు పార్లమెంటు సభ్యుల ప్రశంస

ఉక్కు కర్మాగారాలను గురించి లోక్‌సభలో చర్చ జరిగిన సందర్భంలో

('విశాలాంధ్ర' విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 25

వివిధ రంగాల్లో చైనా సాధించుతున్న మహత్తర విజయాలు ప్రభావం భారతదేశంలోని వివిధవర్గాలపై ఏవిధంగా పడుతున్నదో నేడు లోక్‌సభలో హిందూస్తాన్ స్టీల్ కంపెనీ వార్షిక నివేదికపై జరిగిన సందర్భంలో విదితమైంది.

భిలాయ్‌లోని ఉక్కు కర్మాగారాలు హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నాయి.

ఆకంపెనీ చేసమర్పించిన వార్షిక నివేదికపై లోక్‌సభలో ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్‌పాయి చర్చను ప్రారంభిస్తూ ఉక్కుఉత్పత్తిని పెంచుకొనడంలో చైనా కృషిని ఎంతగానో మెచ్చుకొన్నారు. శ్రీ నాథ్ పాయ్ మాటలలోనే కమ్యూనిస్టు పార్టీని, కమ్యూనిస్టు నేతలను అభిమానించేవారు కాదు. ఒక్కయేడాది లోనే చైనా 50 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసుకొన్న విషయాన్ని ఆయన ఉదహరించారు. కట్చే యేడాదికి చైనా తన ఉక్కు ఉత్పత్తిని రెండుకోట్ల టన్నులకు పెంచుకోగలదని అమెరికా డెమొక్రాటిక్ పార్టీ ప్రముఖనాయకుడు శ్రీ స్టీవెన్స్ చెప్పిన విషయాన్ని కూడా శ్రీ నాథ్ పాయ్ తన ప్రసంగంలో ఉదహరించారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఖాడ్లికర్ మాట్లాడుతూ తన్న చిన్న పరిశ్రమల ద్వారా చైనా సాధించుతున్న అభివృద్ధిని పోల్చాని, ఆ అనుభవాన్నుండి మనం నేర్చుకోవడం అవసరమని తెలియజేశారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాణిగ్రాహీకూడా చైనా అనుభవాన్ని వివరించారు.

భిలాయి ప్రత్యేకత

చర్చ సందర్భంలో మరొక విషయం కూడా బయటపడింది. మన దేశంలో పబ్లిక్‌రంగంలో నిర్మించబడుతున్న మూడు ఉక్కు కర్మాగారాల్లోనూ సోవియట్ పాయంలో నిర్మాణమవుతున్న భిలాయిని రూర్కెలా, దుర్గాపూర్ కర్మాగారాలతో సభ్యులు పోల్చి మాట్లాడారు. భిలాయిలో త్వరితగతిన పని పూర్తి అవుతున్న విషయాన్ని వారంతా ఉదహరించారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఖాడ్లికర్ మాట్లాడుతూ, భిలాయిలో నిర్మాణకార్యక్రమం నత్యంగా సాగడానికి బ్రిటన్, జర్మనీల సాయంతో నిర్మించబడుతున్న దుర్గాపూర్, రూర్కెలాలో కార్యం జరగడానికి కల కారణాలను తెలుసుకోవాలన్నారు.

రష్యా నాయకులకు రంగా కృతజ్ఞత

కమ్యూనిస్టులపట్ల పూర్తివ్యతిరేక భావాలుగల ఆచార్య రంగా మాట్లాడుతూ భిలాయిలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి పెట్టడానికి రష్యన్ నాయకులే ముందుకు వచ్చి వుండకపోతే జర్మనీ, బ్రిటన్‌లు ఈ విషయంలో అసలు కదిలి వుండేవి కావన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ మాట్లాడుతూ భిలాయి ఉక్కు కర్మాగార నిర్మాణం అయిదేండ్ల కాలంలోనే పూర్తి అవుతూ వుంటే, రూర్కెలా, దుర్గాపూర్ కర్మాగారాల నిర్మాణానికి అంతకంటే హెచ్చుకాలం ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. పోటీ చైనాను వదలిపెడదాం. చివరికి ఈజిప్టుకూడా మనకంటే వేగంగా ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని సాగించుకొంటున్నదని ఆయన అన్నారు.

దుర్గాపూర్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలను నిర్మించే సందర్భంలో విదేశ సలహాదారులకు విపరీతమైన వేతనాలు కలుగజేస్తున్నందుకు హిందూస్తాన్ స్టీల్ కంపెనీ అధికారులను సభ్యులు తీవ్రంగా విమర్శించారు. వారికిస్తున్న విపరీతమైన జీతాలను కూడా ఖండించారు.

అవినీతి పరులకు కాంట్రాక్టులు

వ్యాపారంలో అవినీతికి పేరు పొందినదని పంజాబు ప్రభుత్వం చెప్పిన ఉత్తరుసింగ్ దుగ్గల్‌కంపెనీకి కొన్ని కోట్లరూపాయల విలువగల కంట్రాక్టులు యివ్వడాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ మొరార్కర్ విమర్శించారు.

సాంకేతిక నిపుణులకు శిక్షణ యిస్తామని సోవియట్ యూనియన్ చెప్పినా ఆ సదవకాశాన్ని విని యోగించుకోనందుకు కూడా ప్రభుత్వాన్ని సభ్యులు ఈ చర్చసందర్భంలో విమర్శించారు. ప్రభుత్వం ఈ రకమైన వైఖరితో కొనసాగించే మనకేశంలో శాశ్వతంగా వికల నిపుణులనే ఉంచుకోవలసిన అవసరం ఏర్పడవచ్చునన్న భయాన్ని వారు వెల్లడించారు.

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో కొంతమంది జర్మన్‌లు అసహ్యకరంగా ప్రవర్తిస్తున్న విషయాన్ని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పాణిగ్రాహీ సభవారి దృష్టికి తీసుకొనివచ్చారు. భారతీయ స్త్రీల నగ్న ఛాయాచిత్రాలనుతీసి వారు తమ దేశానికి పంపిస్తున్నారని ఆయన చెప్పారు.

అవినీతిపరులను ఉక్కు శాఖ మంత్రి కాపాడబానికి ప్రయత్నిస్తున్నారనీ, ఆ మంత్రిత్వ శాఖ దర్శి అయిన శ్రీ బూక లింగంపై కారణమైన ఆరోపణలు వున్నాయనీ, వాటినన్నింటిపైన దర్యాప్తు జరపించాలని శ్రీ నాథ్‌పాయి డిమాండ్ చేశారు.

మన దేశంలోని మూడు ఉక్కు కర్మాగారాల నిర్మాణ వ్యయభారాలను దర్యాప్తు జరపడానికి పార్లమెంటు సభ్యులతోనూ, వారికి సహాయంగా వుండే నిపుణులతోనూ కూడిన ఒక కమిటీని వెంటనే నియమించాలని శ్రీ నాథ్‌పాయి డిమాండ్ చేశారు.

'గ.ర్రంగుడ్డిదైనా దానాకు....'

హైద్రాబాద్, నవంబరు 25

నల్లగొండ ఆనుపత్రిలో 1956 లో వాడిన మందుల విలువ పదివేల రూపాయలు కాగా, ఆసుపత్రి పనివారల జీతభత్యాల క్రింద రు 31,008 లు ఖర్చు అయినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు శాసనసభలో కమ్యూనిస్టు డెమొక్రాటిక్ పక్షసభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

(వి (వి)

యూనుసన్యాసం!

రంగూన్, నవంబరు 25

బర్మా మాజీ ప్రధాని యూను నిన్న రాత్రి ఒక బౌద్ధ మఠంలో ప్రవేశించి, ముండనం చేయించుకొని, కాషాయివస్త్రాలు ధరించి బౌద్ధసన్యాసి అయ్యారు.

ఒకవారం రోజులపాటు యూను ప్రకటనాన్ని విడుదలచేయకుండా వున్నారట. ధర్మదాస్ అని నామకరణం చేసుకున్నారు. రంగూన్‌లో భిక్షాటన చేశారు.

బొంబాయి శాసనసభకు కమ్యూనిస్టు ఎన్నిక

బోరంగాబాద్, నవంబరు 24

బొంబాయిశాసనసభకు బోరంగాబాద్ జిల్లాలోని కంగాపూర్ నియోజకవర్గంనుండి జరిగిన ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీమతి కరుణాచాదరి ఎన్నుకోబడినట్లు నేడు ప్రకటింపబడింది.

శ్రీమతి కరుణాచాదరి కమ్యూనిస్టు - సంయుక్త మహారాష్ట్రసమితి అభ్యర్థిగా పోటీచేశారు.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఇది అవసరమైనదని వివరణ

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాద్, నవంబరు 26

కృష్ణాజిల్లాలో బస్సుల జాతీయకరణకు ప్రయివేట్ బస్సు యజమానులు తెలిపే అభ్యంతరాలను పరిశీలించి, అటుపిమ్మట తుదినిర్ణయం చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ప్రకటించారు.

శాసనసభలో పలువురు సభ్యులు వేసిన ప్రశ్నలకు శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానమిస్తూ పైవిధంగా తెలిపారు.

ఈ విచారణ జరిపించే అధికారం ముఖ్యమంత్రికి లేదని ప్రయివేట్ బస్సు యజమానులు వాదించవచ్చుగదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు:

బస్సు యజమానులు ఏమి ఆలోచిస్తున్నారో నాకు తెలియదు. కాని, అడ్వకేట్ జనరల్‌ను, న్యాయనిపుణులతో దారులను, ఇతరులను ఆలోచించిన మీదటనే ఈ పద్ధతిని ప్రభుత్వం చేపట్టింది. సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుదృష్ట్యా ఈపని చేస్తున్నాం.

రాష్ట్రమంతటా ఒకే రకమైన బస్సు టిక్కెట్టులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారా అని శ్రీయుతులు వెల్లంకి విశ్వేశ్వరరావు, కాశిరెడ్డి, స్వామి మేమయ్యగార్లు ప్రశ్నించగా అలాంటి నిర్ణయం యించా జరగలేదనీ, ఈ విషయంలో వేతనాల సంఘం కొన్ని సిఫారసులు చేసినదనీ, రాష్ట్రమంతటా ఒకే రకమైన టిక్కెట్లు ప్రవేశపెట్టితే ఆదాయం పెరిగే అవకాశం కలదనీ ముఖ్యమంత్రిగారు జవాబిచ్చారు.

ఓవర్‌లోడ్ సమస్య

ఓవర్‌లోడ్ వేస్తున్న ప్రయివేట్ బస్సు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారన్న ప్రశ్నకు జవాబిస్తూ ఈ సమస్యను ఆలోచిస్తున్నామనీ, ఓవర్ లోడ్ వేసిన బస్సు యజమానులపై పెద్ద మొత్తం జరిమాను విధించేందుకు అవకాశం కలదని ముఖ్యమంత్రి అన్నారు.

చైనాలో ఉక్కు ఉత్పత్తి

హాంకాంగ్, నవంబరు 24

ఈ సంవత్సరం జనవరినుండి నవంబరు 20 వ తేదీవరకు 90 లక్షల టన్నుల ఉక్కును చైనా ఉత్పత్తి చేసిందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

జోర్డాన్‌పై ఇజ్రాయల్ విమాన దురాగతం

అమ్మన్, నవంబరు 25

ఇజ్రాయల్ జెట్ విమానం ఒకటి తమ సరిహద్దును అతిక్రమించి వచ్చి, మూడు గ్రామాలపై ఒక్కొక్క బాంబును పడవేసి వెళ్ళిందని జోర్డాన్ సైనికాధికారి ఒకరు తెలిపారు. అయితే ధన, ప్రాణ నష్టమేమీలేనట.

మెట్రిక్ తూకాలు

వాటి సాధకబాధకాల్ని గూర్చి అధికార ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25

భారతదేశంలో కొలమానాల్లో మెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టడంవల్ల బ్రిటన్, ఇతర కమన్వెల్త్ దేశాలలోను, అమెరికాలోను భారతదేశం సాగించే వర్తక వాణిజ్యాలకు ఎట్టి ప్రతిబంధకమూ కలుగదని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

మెట్రిక్ పద్ధతి అవలంబించడం ద్వారా వర్తకం దెబ్బతింటుందేమోనని కొన్ని కామన్వెల్త్ వర్గాలలో ఏర్పడ్డ అనుమానాలకు ఆధారం లేదనీ, తానను సరించే మెట్రిక్ పద్ధతిని తన సరుకుల్ని కొనుగోలుచేసే దేశాలపై (ప్రధానంగా బాట్, టీ, బట్టల కొనుగోలుదార్లపై) రుద్దేవుద్దేశం భారతదేశానికి లేదని కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖా కార్యదర్శి శ్రీ కె. వి. వెంకటాచలం "మెట్రిక్ పద్ధతికి మార్పు" అన్న విషయమై జరిగిన సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

పాక్ నియంత చర్య

లాహోర్, నవంబరు 24

పాక్ నియంత అయూబ్ ఖాన్ పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు జడ్జి ఖలీల్ హుస్సేనును నేడు శాస్త్రీయంగా బర్తరఫ్ చేశాడు.

బర్తరఫ్ ఉత్తర్వు అందగానే, నేర విచారణను అపుజేసి, కోర్టుకు వెడిసి హుస్సేన్ వెళ్లిపోయారు.

జారుబిన్ మరణం

రష్యా విదేశాంగశాఖ ఉపమంత్రి

లండన్, నవంబరు 25

సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి, అమెరికాలోని మాజీ సోవియట్ రాయబారి అయిన జార్జి జారుబిన్ నిన్న చనిపోయారని టాస్ వార్తాసంస్థ తెలిపింది. కొంతకాలంగా ఆయనకు చాల జబ్బుచేసిందనీ, దానితోనే చనిపోయారనీ 'టాస్' వివరించింది.

జారుబిన్ 1944 లో కెనడాలో సోవియట్ రాయబారిగా వుండేవారు. ఆ తరువాత 1947 మొదలుకొని 1952 వరకు బ్రిటన్‌లో రాయబారిగా వున్నారు. 1952 లోనే ఆయన అమెరికాలో సోవియట్ రాయబారి పదవిని స్వీకరించారు. ఈ సంవత్సరం జనవరిలో సోవియట్ ప్రభుత్వం ఆయనను విదేశాంగశాఖ ఉపమంత్రిగా నియమించింది. అమెరికాలో సోవియట్ రాయబార పదవిని మెన్షికోవ్‌కి అప్పగించి జారుబిన్ మాస్కోకు వెళ్ళారు.

సభలో మంత్రులు గైరుహాజరు

లోక్‌సభ స్పీకర్ మందలింపు

న్యూఢిల్లీ, నవంబరు 25

మంత్రులు తమకు సంబంధించిన విషయాలు చర్చకు వచ్చినప్పుడు సభలో హాజరుకావడంలేదు నేడు లోక్‌సభలో స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ మందలించారు.

ఈనెల ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే పార్లమెంటు సభ్యుల అన్నతులు బిల్లుపై చర్చకు జవాబు చెప్పడానికి న్యాయశాఖా మంత్రి ఇంకంతకాలం తీసుకుంటారని స్పీకర్ ప్రశ్నించారు. కాని ఆయన ప్రశ్నకు జవాబు చెప్పడానికి సభలో న్యాయశాఖా మంత్రిగాని, డిప్యూటీమంత్రి గాని లేరు.

అప్పుడు స్పీకర్ మందలించగా దేశవ్యవహారాలమంత్రి శ్రీ పంత్ లేచి "మంత్రులమైన మేమంతా ఇక్కడ వున్నాం" అని అన్నారు.

స్పీకర్: మీ పట్టుగారాన్ని చూపుతూనే మీ సమాధానాన్ని నేను అంగీకరించలేనని చెప్పవలసివస్తున్నది. బిల్లు చాలా ముఖ్యమైనది. ఆ బిల్లుపై చర్చకు మూడు రోజులు కేటాయించబడినాయి. ఆ శాఖకు సంబంధించిన ప్రధాన మంత్రిగాని, ఉపమంత్రిగాని సభలో లేకపోవడం అత్యంత శోచనీయమైన విషయం."

గౌరవనీయులైన మంత్రులు ఈ సభవారిపట్ల మరింత మర్యాదగా వ్యవహరించవలసివుంది.

స్పీకర్ ఇలా అంటూవుండగా హడావుడిగా న్యాయశాఖ ఉపమంత్రి సభలోకి పరుగెత్తుకొని వచ్చి కూర్చున్నారు.

కాశ్మీర్ సమస్యపై పశ్చిమ రాజ్యాల భారతవ్యతిరేకవైఖరి

పాక్ భూభాగంగా చూపెడుతూ ఐరాసచే పటం

న్యూఢిల్లీ, నవంబరు 25

తాము ప్రచురించిన ఐరాస దర్శిని గ్రంథంలో జమ్మూ-కాశ్మీరును భారత దేశ అంతర్భాగంగా చూపెట్టకపోగా, పాకిస్తాన్‌లోని ఒక భాగంగా దాన్ని చూపెట్టే ఒకపటాన్ని ఐరాసవారు ప్రదర్శించిన విషయం నేడు లోక్‌సభా ప్రశ్నా సమయంలో బయటపడింది.

కమ్యూనిస్టు సభ్యులు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, మహమ్మద్ ఇలియాస్‌లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేడు విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ లక్ష్మీమీనన్ ఐరాస లోని భారతప్రతినిధి ఈ విషయమై జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను సభవారి ముందుంచారు.

పాకిస్తాన్‌లోని భాగంగా కాశ్మీరును చూపెడుతూ పటాన్ని ప్రదర్శించినందుకు ఐరాస అధికారులు వివరాన్ని వెల్లడించినట్లు ఆ ఉత్తర ప్రత్యుత్తరాల వలన వికసించింది.

భారతదేశంలోని భాగంగా కాశ్మీరును చేర్చాలని ఐరాసలో భారత ప్రతినిధి శ్రీ ఆర్.లాల్ లేఖకు ఐరాస అధికారి జవాబు వ్రాస్తూ అందుకు నిరాకరించారు.

కాశ్మీరు తుది హోదా యింకా నిర్ణయించబడలేదు. కాబట్టి దానిని అలా చేయడం నేడుంచదలచామన్నారు.

కాశ్మీరు భారతదేశంలోని భాగమని పశ్చిమరాజ్యాలు గుర్తించడం లేదని సభవారికి సమర్పించిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్లనే స్పష్టమవుతున్నది.

కాశ్మీరువిషయమై ఐరాస కార్యదర్శి తన లేఖలో వెలిబుచ్చిన అభిప్రాయాలతో భారతదేశం ఏకీభవించడంలేదని శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలిపారు. అయితే ఐరాసవారు భారతవ్యతిరేక వైఖరిని తీసుకోవడంవల్ల భారత ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యను ఆమె తెలుపలేదు.

పాకిస్తాన్‌లో భాగంగా కాశ్మీరు చూపెట్టే పటాన్ని గురించి ఐరాస కార్యదర్శి వ్రాస్తూ, అది చిత్రకారుని పొరపాటువలన జరిగిందని సాకు చెప్పారు. దీనిపై సభ్యులు అనేక ప్రశ్నలు వేయడానికి ప్రయత్నించగా డిప్యూటీ స్పీకర్ అందుకవకాశం యివ్వకుండా తరువాతి ప్రశ్నను తీసుకొన్నారు.

జాత్యహంకారులకు లండను కోర్టులో శిక్షలు

లండన్, నవంబరు 25

లండన్‌నగరంలో ఆగస్టునెలలో తెల్లవారు కొంతమంది జాత్యహంకార ప్రదర్శనలకు పూనుకొని కొంతమంది నీగ్రోలను కొట్టారు ఆ సందర్భంలో జాతి కలహాలు చెలరేగాయి.

ఈ సందర్భంలో అరెస్టయిన తొమ్మిదిమంది తెల్లయువకులకు కోర్టువారు నేడు నాలుగేసి సంవత్సరాల కారాశిక్ష విధించారు. వీళ్ళకి 17 - 20 సంవత్సరాల లోపువారే.

ఈ తీర్పుపై అప్పీలుచేసుకోడానికి కోర్టువారు అనుమతిని నిరాకరించారు.

గతనెల సంబంధించి సంతరక్షణ న్యాయస్థానం ఇటువంటి నేరాలను చాల కఠినంగా అణచివేయవలసిన సమయం వచ్చిందనీ ఈ అప్పీలుకు అనుమతిని నిరాకరిస్తూ న్యాయమూర్తి సర్ గిల్బర్ట్ పాల్ అన్నారు.

నీగ్రోలపేరుతో తాము ఒక కారులో బయలుదేరామని ఈ విచారణ సందర్భంలో నేరస్థులు ఒప్పుకున్న విషయాన్ని ఈ న్యాయమూర్తి పేర్కొని, లండను నగర వీధులలో వీరు మనుషులను వేటాడడానికి ఒడిగట్టారని ఖండించారు.

ఆత్మకూరు ఉప ఎన్నికలో ప్రతిపక్షాల ఐక్యత

తమ అభ్యర్థిని ఉపసంహరించుకొని శ్రీ జి. సి. కొండయ్యను బలపర్చడానికి ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 24

నెల్లూరుజిల్లా ఆత్మకూరు ఉపఎన్నికలో ప్రతిపక్షాలన్నీ కలసి కాంగ్రెసు అభ్యర్థిని ఓడించవలసిన ఆవశ్యకతదృష్ట్యా ఆంధ్రకమ్యూనిస్టుకమిటీ తన అభ్యర్థి శ్రీ మోటపోతుల శంకరరెడ్డిగారిని ఉపసంహరించుకొని, శ్రీ జి. సి. కొండయ్యగారి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి నిర్ణయించింది.

ఆత్మకూరు ఉపఎన్నికలో ప్రతిపక్షాల తరఫున అభ్యర్థిని నిర్ణయించడానికి, ప్రతిపక్షాలతోనూ, ఇతర స్వతంత్రులతోనూ చర్చించి నిర్ణయం తీసుకోడానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీయుతులు చంద్ర రాజేశ్వరరావు, తమ్మారెడ్డి సత్యనారాయణ, జి. యల్లమందారెడ్డి గార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

నెల్లూరుజిల్లాలో వున్న ప్రతిపక్ష పార్టీలు, వ్యక్తులు కలసి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిని ఓడించడానికి కృషి చేయాలనీ, అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిని నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి విజ్ఞప్తిచేసింది. కాని ప్రతిపక్షాలు సమావేశమై ఒక నిర్ణయానికి రాకముందే ప్రజాసోషలిస్టుపార్టీవారు తమ అభ్యర్థిగా శ్రీ జి. సి. కొండయ్యగారిని నిర్ణయించి ప్రకటించారు. ఈ పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీతరఫున శ్రీ మోటపోతుల శంకరయ్యగారిని అభ్యర్థిగా నిర్ణయించి, ఉపసంహరం ప్రకటించింది.

ఈ ప్రకటనల తరువాత నెల్లూరు జిల్లాలోనున్న ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, ఇతర స్వతంత్రులు కలసి ఆత్మకూరు వుపఎన్నిక గూర్చి నవంబరు 18, 19 తేదీలలో సంప్రదింపులు సాగించారు. ఈ చర్చలలో కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీ చంద్ర రాజేశ్వరరావు, తమ్మారెడ్డి సత్యనారాయణ, జి. యల్లమందారెడ్డి, బసవారెడ్డి శంకరయ్య, మోటపోతుల శంకరయ్య గారలు పాల్గొన్నారు. ప్రజాసోషలిస్టుపార్టీ తరఫున శ్రీ జి. సి. కొండయ్యగారు పాల్గొన్నారు. కాసనమండలి సభ్యులైన శ్రీ వెజవాడ పాపిరెడ్డి, శ్రీ వెల్లేటి వెంకట కృష్ణారెడ్డి, శ్రీ వెళ్ళూరి రామచంద్రారెడ్డి, శ్రీ దొడ్డ వెంకట నరసారెడ్డి, శ్రీ ధనపోతుల నరసింహంగార్లు, ఇంకా ఇతరులూ పాల్గొన్నారు. ఈ సంప్రదింపులలో పాల్గొన్న వారందరూ ఆత్మకూరు ఉప ఎన్నికలో కాంగ్రెసును ఓడించడానికి ఐక్యంగా కృషిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆత్మకూరు ఉప ఎన్నిక సందర్భంలోనే గాక, నెల్లూరు జిల్లా ప్రజల నెదుర్కొంటున్న ఇతర ప్రజాసమస్యలపైగూడ ఛిన్నభిన్నస్థితిలో వ్యాపించి పనిచేయవలసిన అవసరమున్నదని గుర్తించారు.

ఈ పరిస్థితులద్దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్య

(మిగతా 2వ పేజీలో)

విశాలాంధ్ర

గురువారం 27-11-58

శకమాన మార్గశిరం 6-1880

'చీకటి కోణం'లో కాంతి రేఖలు

ఆఫ్రికా ఖండం బహానాకు స్వయం "చీకటి కోణం"గా పిలవబడేది. ఇప్పుడా చీకటిని చీల్చుకొని స్వాతంత్ర్య కాంతి రేఖలు వెలువడుతున్నాయి. ఘనా - గినియాల విలీనీకరణ ప్రతిపాదన అందుకొనదగిన్నది.

ఆఫ్రికా ఖండాన్ని కృత్రిమంగా ముక్కలుముక్కలుచేసి అక్కడ నివసిస్తున్న నల్లజాతుల వారిని భిన్నాభిన్నంచేసి, "దొంగలు దొంగలు పూళ్ళు పంచుకున్నట్లు" పాశ్చాత్య సామ్రాజ్యవాదులు పంచుకొని శతాబ్దాలుగా దోచుకున్నారు.

మొత్తం ఆఫ్రికాలో గల 23 కోట్ల జనాభాలో దాదాపు నాల్గవవంతు పశ్చిమాఫ్రికాలో నున్నారు. పశ్చిమాఫ్రికాలో బ్రిటిషు సామ్రాజ్యవాదులు 50 లక్షల చదరపు మైళ్ళ ప్రాంతాన్ని 4 కోట్లమంది ప్రజలనూ 18 వ శతాబ్దం నుండీ పరిపాలిస్తుండగా, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు 19 లక్షల చదరపు మైళ్ళ ప్రాంతంలో కోటి 86 లక్షలమంది ప్రజలను పెత్తనంచేస్తూ వచ్చారు. "నాగరికతా సందేశాన్ని" అందించే మిషతో, అక్కడి ప్రజలను అమానుషంగానూ, రాక్షసంగానూ, బానిసలనుచేసి సామ్రాజ్యవాదులు దోచుకొంటున్నారు. మందలు మందలుగా ఈ "బానిసల్ని" అమెరికా ఖండానికి తరలించారు. ఈ క్రమంలో వేలమందిని కోపమొచ్చినప్పుడల్లా గంగపాలు చేశారు. అనేకసార్లు ఆఫ్రికా జాతుల విముక్తి పోరాటాలను రక్తసిక్తం గావించారు. లక్షల కొద్దీ ప్రజలనుకాల్చివేశారు.

అయినా ఆఫ్రికాలోనూ, అరబ్బు దేశాలలోనూ స్వాతంత్ర్య జ్వాలలు చల్లారలేదు; ప్రజ్వరిల్లాయి. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అరబ్ జాతీయ విముక్తి పోరాటం యీ తరంలో ఉన్నతదశకు వచ్చింది. మొరాక్కో, ట్యునీషియాలు ఫ్రెంచి సామ్రాజ్యవాదం నుండి బయటపడ్డాయి. అల్జీరియా స్వాతంత్ర్య ప్రభుత్వం ఏర్పడటంతో ఆ విముక్తిపోరాటమూ త్వరలో విజయాన్ని సాధించవచ్చు.

కాగా పశ్చిమాఫ్రికాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పాలించిన ఘనా 1957 మార్చిలో స్వాతంత్ర్యం పొందింది. మొన్న అక్టోబరులో డిగోల్ ప్రతిపాదించిన రాజ్యాంగ చట్టాన్ని తిరస్కరించి గినియా ఫ్రెంచి సామ్రాజ్యవాదం నుండి విడిపోయింది. ఇప్పుడు గినియా ఘనా ప్రధాను లిరువురూ తమ దేశాలను కలిపి ఒక ఐక్య సమాఖ్యగా రూపొందించాలని నిర్ణయించుకున్నారు. పశ్చిమాఫ్రికాలో సామ్రాజ్యవాద పాలితదేశాలన్నీ విముక్తి పొంది ఒకే స్వాతంత్ర్య సమాఖ్యగా రూపొందాలనీ, అందుకు యీ సమాఖ్య నాంది ప్రస్తావన గావాలనీ వారు ఆశిస్తున్నారు.

బ్రిటిష్ కామన్వెల్త్‌లో సభ్యత్వం గల ఘనా తమతో సంప్రదించకుండా యీ ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నందుకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కినుక వహించినట్లు వార్తలు వస్తున్నాయి.

చివరికి పోయిన కామన్వెల్త్ బానిస బంధనాలతోటి జాతులతో ఏర్పడివున్న ఘనాను బాధించలేదని బ్రిటిష్‌పాలకులు యిప్పటికీ గుర్తించక పోవడం వెర్రితనం.

సామ్రాజ్యవాదుల తరం గడిచి పోతోంది. ఆసియా ఆఫ్రికా అరబ్ దేశాలలో మిగిలియున్న సామ్రాజ్యవాదులనంకెళ్ళు పురోగమిస్తున్న స్వాతంత్ర్యోద్యమాల ముందు ఒకటొకటిగా త్వరితగతిని బద్దలై పోతున్నాయి.

పశ్చిమాఫ్రికా శీతోష్ణ స్థితికి తట్టుకోలేక తూర్పు ఆఫ్రికాలోవలె పాశ్చాత్యులు అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకోలేక పోయారు. "తెల్లవారికి వల్లకాడుగా" ప్రసిద్ధి కెక్కిన పశ్చిమాఫ్రికా, పాశ్చాత్య సామ్రాజ్యవాదులకు "నల్లకాడు"గానే పరిణమిస్తుంది. పూర్తిగా విముక్తి పొంది స్వాతంత్ర్య సమాఖ్యగా అవతరిస్తుంది. ఆ మహత్తర ఆశయానికి పునాదిగా ఘనా గినియాల ప్రయత్నం జయప్రద మయ్యేందుకు స్వాతంత్ర్య దీపాసులంతా అండగా నిలుస్తారు.

ఆత్మకూరు ఉపఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

కర్గంచే నిలుపబడిన ఉపసంఘం కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థియైన మోటపోతులంకరయ్యగారి అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించి ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థియైన జి. సి. కొండయ్యగారిని బలపర్చడానికి నిర్ణయించింది.

ఉపసంఘం ప్రకటన

ఉపసంఘ సభ్యులు తీర్మానించిన విధంగా ప్రకటించారు.

గత పదకొండు సంవత్సరాలనుండి కాంగ్రెసు భారతదేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పరిపాలన చేస్తుండి కూడా, ఏ ఒక్క ప్రజాసమస్యనూ పరిష్కరించలేకపోయింది. ప్రజల జీవితపరిస్థితి బాగుపడడానికి మారుక్రమంగా క్షీణించుకుపోవుంది. ఆహార పదార్థాలధరలు విపరీతంగా పెరుగుటవలన కార్మికులు, మధ్యతరగతివారు, ఇతరవేదలు తమకు వచ్చే జీతాలతో చాలబాధలుపడుతున్నారు. నిరుద్యోగం పెరుగుతూంది.

ప్రభుత్వ అధీనంలోవున్న బంజరు భూములను వ్యవసాయం కూలీలకు యివ్వకపోగా, యిప్పటికే సాగు చేసుకుంటున్న బంజరు భూములను గుంజుకుని రాజకీయ బాధితులు పేరుతో లిగినవారికి అప్పచెప్పుతూ వుంది. వ్యవసాయం కూలీలకు కనీసవేతనాలు నిర్ణయిస్తామని చేసిన వాగ్దానాన్ని యింతవరకు నెరవేర్చలేదు.

కౌలుదార్లకు రక్షణ కల్పించకపోగా వారిని బేదఖల్ చేయడానికి అవకాశమిచ్చే కౌలుదార్ల రక్షణ చట్టాన్ని తీసుకు వచ్చింది. అలాగే యీసారూ రైతులచుట్టూ కూడా వెబ్బిపిస్తూ యీసారూ కర్రుపట్టాన్ని తెచ్చింది. గరిష్టపరిమితి ద్వారా వేలకు భూములిస్తామని చేసిన వాగ్దానాన్ని కాలదన్ని భూస్వాములకూ పరపు కంపనీలకు చేసుకొని చిన్నమామూళ్ళ ద్వారా రాబోయే చట్టానుండి తప్పించుకోడానికి అవకాశం కల్పించింది. ప్రభుత్వ ధనాన్ని అనేక రూపాలదుర్వినియోగం చేస్తూ రైతులమీద పన్నుల భారాన్ని క్రమంగా పెంచుతోంది. రాష్ట్ర మంత్రులూ గల నీటి వనరులను ప్రజల సహకారంతో ఉపయోగం లోనికి తీసుకురాకడానికి మారు, రైతులు తమంతటతాము సహకరించి కృషి చేసుకొని నీరు ఉపయోగించు పన్నులు కానూ వారిమీద అపరాధపు పన్నులు విధించడం జరుగుతూ వున్నది.

చేదు విద్యాస్థాయి పడిపోయింది. విద్యార్థులకు సౌకర్యాలను కలుగజేయకుండా, జీతాలను, యితర ఫీజులను పెంచడం జరగుచున్నది.

కాంగ్రెసు పాలన క్రింద వున్న దుర్భరజీవితానికి విసిగి కార్మికులు, కూలీలు, విద్యార్థులు, ఇతర ప్రజలు సమ్మెలుచేస్తే వాటిని నిర్దాక్షిణ్యంగా అణచడానికి కాంగ్రెసు ప్రభుత్వం పూనుకుంటున్నది.

కాంగ్రెసు పాలనలో లంచగొండితనం, బంధుప్రీతి, అక్రమ కక్షపాతం, కిటకిట్టాడుతూ వున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చెలాయిస్తున్న కాంగ్రెసు పక్షంవారు బస్సు రూట్ లైసెన్సులు, కాంట్రాక్టులు తమ గ్రూపువారికి దానం చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి, రోడ్లు, ఇరిగేషన్ మొదలగు సౌకర్యాలు కూడా తమగ్రూపువారి సంకుచిత ప్రయోజనాలను దృష్టిలోవుంచుకొని చేస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వాధికారాన్ని తమ స్వార్థప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తున్నారు.

ఆత్మకూరు తాలూకా యిరిగేషన్, రోడ్లు, స్కూళ్ళు, ఆస్పత్రులు మొదలైన వాటి విషయంలో చాలా వెనుకబడివుంది. అందుచే ప్రజల జీవిత పరిస్థితి నిష్టంగావుంది. ఎన్నికల సమయం వచ్చినప్పుడల్లా మంత్రులవచ్చి వాగ్దానాలుచేసి గెలిపించడం మామూలే. గత పదకొండు సంవత్సరాల కాంగ్రెసు పాలనలోనూ యీ తాలూకాకు చేసిన సౌకర్యాలు అతి స్వల్పం.

గతంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఉపఎన్నికలలోకన్నా ఆత్మకూరు ఉపఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెసును ఓడించి, కాంగ్రెసు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలమీద తీర్పునిచ్చివున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అతిగా దక్షిణపార్టీలు అభ్యుదయ కాముకశక్తుల మధ్య చీలికతో కాంగ్రెసుకు బలంగా వుంది. ఆత్మకూరు నియోజక వర్గంలో 1955 ఎన్నికలలో అతివాద శక్తుల మధ్య ఆధిక్యత వల్లనూ, ఆత్మకూరు నియోజకవర్గంలో అభ్యర్థి అభ్యర్థియైన వున్న బెజవాడ గోపాలరెడ్డిగారు గెలిచి ఆత్మకూరు తాలూకాను భూస్వామ్య వర్గంగా చేస్తారని భ్రమలు కల్పించడంవల్లనూ కాంగ్రెసు గెలవగలిగింది. కేవలం తాలూకాలోని అతివాద శక్తులన్నీ ఐక్యమైనాయి. బెజవాడ గోపాలరెడ్డిగారు ఆ ఎన్నికల సమయములో యిచ్చిన వాగ్దానాలలో యే ఒక్కటీ చెల్లించలేకపోవుటవలన జాటి బూటకత్వం బట్టబయలయింది. ఈ పరిస్థితులలో కాంగ్రెసు అభ్యర్థిని తప్పక ఓడించగలుగుతామని విశ్వసిస్తున్నాము.

తాలూకాలోని ప్రజలు ఒక్కుమ్మడిగా కదలి అభ్యుదయశక్తులన్నీ బలపరచుచున్న శ్రీ జి. సి. కొండయ్యగారికి ఓట్లిచ్చి గెలిపించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ తరపున కోరుతున్నాం.

శ్రీ కొండయ్యగారి పత్రికా ప్రకటన

ఆత్మకూరు, నవంబరు 26

ఆంధ్రప్రదేశ్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:

ఎంతో కాలంనుండి ప్రజలకోసం చిన భూసంస్కరణలు బుట్టదాఖలా అయ్యే పరిస్థితి ఏర్పడింది. కార్మికుల కనీస వేతనాలు, హామీమంత్రిరావు కమిటీ సిఫారసులు ప్రయివేటు రంగాలకు అన్వర్తింపజేయడం, వీధి, ధనిక వ్యత్యాసము లేకుండా పన్నుల భారం పెరిగిపోతోంది. పరిపాలనా వ్యవస్థ నానాటికి దిగజారిపోతూ తుదకొక మూలా శ్మశానంగా మారిపోయింది. ప్రజలను పీడించి వసూలు చేసిన పన్నులు పాక్షిక ప్రయోజనాలకు వినియోగించడం నిత్యకృత్యమై పోయింది. ప్రభుత్వకాళ్ళకు మూతి ప్రయోజనాలకు, వ్యక్తిగత లక్షల సాధించుకోటానికి విని యోగించుకొంటున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ప్రజలను ఏం చేసి ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు అన్ని రంగాల్లోను కలసి పనిచేయవలసియున్నది.

ప్రజాస్వామికశక్తుల మధ్యవున్న అనైక్యత ప్రజలమీద అధికారం చలాయిస్తున్నవారికి బలంగావుంది. ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ప్రజాస్వామిక శక్తులమధ్య నున్న అభిప్రాయ భేదాలను చర్చించిదిద్దుకొని విజ్ఞంగా పని చేయవలసిన అవసరం ఎంతేని వుంది. అందుకు నా సాయశక్తులా కృషి చేస్తాను.

ఆయా పక్షాలపై విజ్ఞంగా కృషిచేసి ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి. ఇట్టి కార్యాచరణకు సోషలిస్టులు, కమ్యూనిస్టులు, తదితర ప్రజాస్వామ్యవాదులంతా కలసిరావాలి. ఆంధ్రప్రదేశ్‌లో జరుగనున్న జరుగుచున్న - ఉపఎన్నికలు ఇందుకు గీటురాళ్ళు కావాలి. ఆత్మకూరు, ఉపఎన్నికను ఇందుకొక సవాలుగా స్వీకరించి ప్రతిపక్షపార్టీలు ప్రముఖుల ఏకమై కాంగ్రెసును ఓడించటానికి కలసి రావలసిందిగా కోరుచున్నాను.

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్షాలు ముందుగా సంప్రతింపుల సాగించనందున ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థిగా నన్ను, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ మోటపోతుల శంకరరెడ్డిగారినీ, నిర్ణయించడం జరిగింది. ఈ అనైక్యతవలన కాంగ్రెసుకు బలం చేకూరడం ప్రజాస్వామ్యశక్తులు కలహీనపడడం జరుగును. ఈ కంథావలన ప్రజానీకానికేలేని అపకారం చేసినవారమవుతాము. కాన అన్ని పార్టీలు ఏకోన్ముఖంగా నిలచి ఈ బై ఎలక్షనులో కాంగ్రెసును ఓడించి అసెంబ్లీలోను, ఐయుటను ప్రజాసమస్యల పరిష్కరించుటకు ఎనలేనికృషి సాగించవలసి యున్నది.

ఈ అవసరాన్ని గుర్తించి కమ్యూనిస్టుపార్టీ తమ అభ్యర్థిని ఉపసంహరించుకొని నన్ను బలపరచవలసినదిగా కమ్యూనిస్టుపార్టీని, నా విజయం ప్రతిపక్షాల విజయంగా భావించి నన్ను బలపరచమని ప్రతిపక్షాలవారినీ కోరుచున్నాను.

ఆంధ్ర యూనివర్సిటీ బిల్లుపై చర్చల వివరాలు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 25

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవికాలపరిమితిని 1959 ఏప్రిల్ 30వ తేదీవరకు పొడిగిస్తూ ఆంధ్ర శాసనసభలో ఆంధ్ర యూనివర్సిటీబిల్లుకు చిన్న సవరణను ఆమోదించింది. (ఈ వార్త క్లుప్తంగా నిన్నటి 'విశాలాంధ్ర'లో ప్రకటించాం - సం.)

ఈ కాలపరిమితి పొడిగింపును తగ్గించాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణ శాసనసభలో వీగిపోయింది.

ఆ తరువాత ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై శాసనసభ చర్చను ప్రారంభించింది. ఈ చర్చ రేపటికి వాయిదా పడింది.

ఈ బిల్లుపై ఈరోజు జరిగిన చర్చ వివరాలు ఇవి:

శాసనసభలో నిన్న జరిగిన చర్చల దృష్ట్యా విద్యామంత్రి ఈ బిల్లుకు మూడు సవరణలను ప్రతిపాదించారు. దీనిపై అనేకమంది సభ్యులు పాయింట్స్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు. శ్రీ జానిలాల్ గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, ఈ బిల్లుకేవలం మార్పు చేస్తే, కొత్తబిల్లుగానే పరిగణించవలసి వస్తుందన్నారు.

వైస్ ఛాన్సలర్ ఎన్నిక నిలుపు చేయాలని అనేకసార్లు ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్‌కు ప్రభుత్వం నోటీసు పంపించటం సెనేట్ అధికారాలు భంగపర్చటమేనని శ్రీ వానిలాల నిమర్శించారు.

శాసనరీత్యా వైస్ ఛాన్సలర్‌కుగల అధికారాలు, విధులు ఏమిటో చెప్పాటానికి అడ్వకేట్ జనరల్‌కు నివేదించాలని మంత్రి అచ్చన్నగారు సూచించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్‌కు ప్రభుత్వం నోటీసు పంపించటం సెనేట్ అధికారాలు భంగపర్చటమేనని శ్రీ వానిలాల నిమర్శించారు.

శాసనరీత్యా వైస్ ఛాన్సలర్‌కుగల అధికారాలు, విధులు ఏమిటో చెప్పాటానికి అడ్వకేట్ జనరల్‌కు నివేదించాలని మంత్రి అచ్చన్నగారు సూచించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్‌కు ప్రభుత్వం పంపించిన ఉత్తరం పుసెనేట్‌పై ఒత్తిడి తేవటానికి చేసిన ప్రయత్నం మాత్రమే. సమర్థులైన వారినే వైస్ ఛాన్సలర్లుగా ఆంధ్ర యూనివర్సిటీ ఎన్నుకొంటున్నది. ఈ సవరణబిల్లు లేకపోయినా అనవసరం. ఈ దఫాకు వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకొనే అవకాశం సెనేట్‌కు ఒసగాలనీ, ఈ బిల్లును ఉపసంహరించుకోవాలనీ నేను విద్యామంత్రిని కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ, వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకొనే అధికారం సెనేట్‌కు కలదన్నారు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు ప్రసంగిస్తూ, ఈ బిల్లు చెడుసాంప్రదాయానికి చిహ్నం కాకలదని విమర్శించారు.

పిమ్మట ప్రతిపక్షసభ్యుల ప్రతిపాదించిన సవరణలను సభవారు త్రోసివేసి, బిల్లును ఆమోదించారు.

రాజకీయ బాధితులకోసం 1900 మంది దేదఖలు

శాసనసభ ప్రశ్నోత్తరాలలో వెల్లడి

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 25

కొందరభూములను ప్రభుత్వం ఈ క్రిందివిధంగా పంచిపెట్టినదని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు శ్రీ గన్నవేనియ్యగారు వేసిన ప్రశ్నకు సమాధానంగా శాసనసభలో నేడు చెప్పారు.

రాజకీయ బాధితులకు 1795.8 ఎకరాలు, హరిజనులకు 1531.95 ఎకరాలు, వెనకబడిన కులాలవారికి 2811.2 ఎకరాలు, ఇతరులకు 996.2 ఎకరాలు పంచిపెట్టాం.

రాజకీయ బాధితులకు భూములిచ్చే నిమిత్తం మొత్తం 19.0 మందిని భూములనుంచి తొలగించి వేశామని కూడా మంత్రిగారు చెలిపిచ్చారు.

కనిగిరిలోని ప్రభుత్వపు ఆసుపత్రికి అవసరమైన ఉద్యోగులను నియమించినట్లూ, అవసరమైన పరికరాలను సమకూర్చినట్లూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. యల్లమందారెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

కమ్యూనిస్టు-డెమొక్రాటిక్ పక్ష సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారు క్షయనివారణ కేంద్రాలను గురించి వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కరీంనగర్‌లో క్షయ నివారణ కేంద్రం స్థాపించటానికి అవకాశం వున్నట్లు తాను భావించటం లేదన్నారు.

మధిరతాలూకా మహాదేవపురంలో తాగునీటి అవసరాలను తగ్గించటానికి తహసీల్దారు పోలీసు బలంతో వెళ్ళగలిగిన అనవసరమేమి కలదని కమ్యూనిస్టు - డెమొక్రాటిక్ పక్ష సభ్యుడు శ్రీ కె.ఎల్. నరసింహారావుగారు వేసిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి జవాబిస్తూ, ఒక రైతు అధికారులను ప్రతిఘటించి నందువల్ల పోలీసు బందోబస్తు అవసరమైనదన్నారు.

కె. యల్. నరసింహారావు: మంత్రిగారు చెప్పేదానిలో సత్యం పాలు చాలా తక్కువ. పోలీసులు దాడి చేయవలసిన అవసరమేమిటని ప్రశ్నిస్తున్నాను. ఒకరు వేసిన తకావీ అప్పుకోసం మరొకరి ఆస్తి జప్తు చేయటం న్యాయమా?

మంత్రి: అలాచేస్తే వారు కోర్టుకు వెళ్ళవచ్చు. అది నిజమైతే, మేము తగిన చర్య తీసుకొంటాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు స్థానిక సంస్థల మంత్రి జవాబిస్తూ, 1959 జనవరి నెలాఖరునుంచి కరీంనగర్ పట్టణంలో నిర్మల మొనర్చబడిన మంచినీటిని సరఫరా చేస్తామని హామీ యిచ్చారు.

రాజోలు తాలూకా సభనేటిపల్లి పాఠశాల నిధులు దుర్వినియోగం చేయబడినవని ఆరోపణలు వచ్చినందున, ఆ స్కూలుకు గ్రాంటును ప్రభుత్వం నిలుపుచేసిందని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అల్లూరి వెంకట్రామరాజుగారు వేసినప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకాలో చాలాకాలంగా బంజరు సాగు చేసుకొంటున్న హరిజనులు 711 మంది కాగితపట్టాలకోసం దరఖాస్తులు పెట్టుకోగా, వాటిని తహసీల్దారు మంత్రి దృష్టికి విచారించకుండానే కొట్టి పారేస్తున్నమాట నిజమేనా అన్న ప్రశ్నకు 'లేదు' అని మంత్రిగారు జవాబిచ్చారు.

కర్నూలు జిల్లా ఆదోని మండలగ్రామంలో యానాదులు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రాంతాన్ని తమకు కట్టబెట్టాలంటూ ఒక రాజకీయ బాధితుడు ప్రభుత్వానికి తదఖాస్తు పెట్టుకున్నమాట నిజమేనా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ శంకరయ్యగారు అడగ్గా, ఆ రాజకీయ బాధితుని దరఖాస్తును ప్రభుత్వం త్రోసివేసిందని రెవెన్యూ మంత్రి జవాబిచ్చారు.

హుచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో స్థాపించబడుతున్న విద్యుదుత్పాదక యంత్రాలలోనూ ఒకటి అనుకున్న పనికిరాకుండా పోయినమాట నిజమేనని, నిర్మాణంలో జరిగిన లోపంవల్లనే అలా సంభవించినదనీ, ఇరిగేషన్ మంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

వైద్యకళాశాలలు: కేంద్రం సహాయం

ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, నవంబరు 24

రాష్ట్రాలలో కొత్త వైద్య కళాశాలల స్థాపనకు, వైద్యకళాశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసే సహాయానికి పరిమితి విధించబడినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు శాసనసభలో శ్రీ ఎస్. కాశిరెడ్డిగారు వేసిన ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

100 మంది విద్యార్థులుండే కొత్త వైద్య కళాశాలను నిర్మించటానికి రు. 80 లక్షలు ఖర్చు అవుతుందనీ, ఆ మొత్తంలో 75 శాతానికి మించకుండా తాము డబ్బు మంజూరుచేస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపిందనీ ఆయన అన్నారు. పోతే, సాలీనా అయ్యే ఖర్చులు విద్యార్థి ఒక్కింటికి 8 వేలు కాగలదనీ, ఈ మొత్తంలో 50 శాతం మించని మొత్తం మాత్రమే కేంద్రం యిస్తుందనీ ఆయన వివరించారు.

వైద్య కళాశాల అభివృద్ధి విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఖర్చులో 75 శాతానికి మించి మంజూరు చేయలేదన్నారు.

కేంద్రం యిస్తున్న ఈ అవకాశాన్ని ఆంధ్ర ప్రభుత్వం వినియోగించుకొంటున్నదా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రిగారు కర్నూలు వైద్య కళాశాల నిర్మాణం విషయంలోను, గుంటూరు వైద్యకళాశాలను అభివృద్ధి చేసే విషయంలోను వినియోగించుకొన్నామని చెప్పారు. (వి వి)

దరఖాస్తు లేనివారికి జిల్లాకలెక్టరుసిఫార్సు

కొల్లేటి లంకల విషయంలో డిప్యూటీ రిజిస్ట్రారు సిఫార్సులను త్రోసిపుచ్చి అసత్యమైన భోగట్టా పంపిన వైనం

ఏలూరు, నవంబరు 26

పశ్చిమగోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు, కోయ కార్యదర్శి శ్రీ వేరల పోశులూ, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారూ యీ క్రింది సంయుక్త ప్రకటన చేస్తున్నారు.

ఏలూరు తాలూకా పోలకూడెం అని ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ వారు గుడివాడలంక ఆయకట్టులోని కొల్లేటి బంజరుకు దరఖాస్తు చేశారు. ఇది యఫ్. యల్. సి. సొసైటీ కాదనీ, యింజనులేదనీ, డబ్బులేదనీ స్థానిక అధికారులు, జిల్లాకలెక్టరూ, ప్రభుత్వం నకు తప్పు భోగట్టా యిచ్చారు. ఆ కారణంతో పదరు బంజరు మోతే అంజరశ్న రాజకుమార్‌గారికి గ్రాంటు అక్రమ యివ్వబడింది. అంజరశ్న రాజకుమార్‌గారు గారపాటి చిన కనకయ్యగారికి సబ్‌లీజు కిచ్చారు. కలెక్టరుపద్దతు, ప్రభుత్వముపద్దతు తిరిగి పనిచేయించుకొనే దంతా గారపాటి చినకనకయ్యగారే

ఈ సంవత్సరం 4-8-58 న చేసిన పోలకూడెం ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ మరల నదరు బంజరుకు దరఖాస్తు చేశారు. 18-10-58 న భూములను గ్రాంటు పొందుటకు వీలుగా వైలాలు మార్పుచేయబడినవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్‌కూడా ఈ సొసైటీకి భూములను యివ్వకపోవడం నదిగా జిల్లా కలెక్టరుకు సిఫారసు చేశారు.

ఈ సంవత్సరం తమకు పేద గ్రాంటు పొందుటకు అవకాశం వుండదని యింజనుదారు గుర్తించారు శ్రీ గారపాటి చినకనకయ్య, తన అనుయాయులు 42 మందితో 'మోతేవారి లంకవీరప్రజలు' అనే పేరుతో యఫ్. యల్. సి రిజిస్ట్రేషనుకు దరఖాస్తు చేయించారు. తమకు భూమి యివ్వడానికి మోతే అంజరశ్న రాజకుమార్ అంగీకరిస్తారు అని వ్రాశారు. ఇది లాలూరీ వ్యవహారము. డిప్యూటీ రిజిస్ట్రారు ఆ సొసైటీని రిజిస్టరు చేయలేదు. ఈ విషయం కూడా డిప్యూటీ రిజిస్ట్రారు కలెక్టరుకు తెలియ పర్చారు.

వాస్తవానికి 'మోతేవారి' లంక అనే వూరూ లేదు అక్కడ ప్రజలూ లేరు. అయినప్పటికీ జిల్లాకలెక్టరు ఈ ఫాల్సు దరఖాస్తుదారులకే సిఫారసు చేశారు అంటే యఫ్. యల్. సి. యస్‌ను డిప్యూటీ రిజిస్ట్రారు సిఫారసును త్రోసిపుచ్చి 'భూమి కావాలి' అని దరఖాస్తుకూడా చేయని చినకనకయ్యగారికి సహకార సంఘ రిజిస్ట్రారు సిఫారసు చేశారు. కలెక్టరుగారు అలాగే పుంటారు. కలెక్టరుగారు కాని యదార్థంగా పీలలని, పొలకూడెం వారులని నమ్మితే ఒక పరిష్కారం చేయవచ్చును. కారు నలుగురిమధ్యగూడు. పొలకూడెం సొసైటీ 150 మంది సభ్యులు మొత్తం మోతేవారి లంకను వారివారి సంఖ్యదామాషాలో సర్దుబాటుచేయవచ్చును. కలెక్టరుగారు ఆ సొసైటీ సభ్యుల సంఖ్య 100 మంది అని తెలియపర్చినట్లు తెలుస్తోంది. అదికూడా యథార్థం కాదు.

వాస్తవార్థ పరిస్థితులను గమనించి రెవిన్యూబోర్డువారు, ప్రభుత్వము డిప్యూటీరిజిస్ట్రారుసిఫారసును అమలు చేయించగోర్తాము. వ్యక్తి ప్రాబల్యమును అత్యపెట్టక బంజరు భూమి విషయంలో యఫ్. యల్. సి. యస్. ఎక్కువ ప్రాధాన్యమిచ్చు ప్రభుత్వ పాలసీని అనుసరిస్తారని గోర్తాము. కలెక్టరు సిఫారసు చేసిన వారు (1) స్థానికులు కాదు (2) గత అన్ని సంవత్సరములలో సేద్యదారులుకారు. (3) ఈ సంవత్సరం దరఖాస్తుదారులు కూడా కారు. ఈవిషయములన్నీ దయచూపవలసిందని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం.

విజయవాడ ఆసుపత్రి అభివృద్ధికి అవకాశం సున్న

శాసనసభలో మంత్రిగారి జవాబు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 24

కరీంనగర్‌లోని సివిల్ ఆస్పత్రి ఉద్యోగులకు గృహవసతిఏర్పాటుచేసే నిమిత్తం 1957-58 లో మంజూరు చేయబడిన లక్ష రూపాయల మొత్తం మురిగిపోవనీ, ఆ గృహాల నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదనీ ఆంధ్ర శాసనసభలో మంత్రిగారు సోషలిస్టు సభ్యుడు శ్రీ సి. నరసింహరావుగారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

విజయవాడ ఆసుపత్రిని అభివృద్ధి చేసే అవకాశం లేదట్టేనని కూడా మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మందపాటి శాంతిరెడ్డిగారు వేసిన ఒక ప్రశ్నకు ప్రజారోగ్య మంత్రి శ్రీ వి. బి. రాజూగారు సమాధానమిస్తూ శాంతిస్వరూపసాగర్ ప్రాజెక్టుకు సమీపంలో వెలసే ద్రవ్యమార్కెటు వెడదలేదు కనుక, ఆ ప్రాజెక్టును కుడివైపు ప్రణాళిక మూలాంశాలలో చేర్చకపోయినా ప్రమాదం లేదన్నారు.

మరొక ప్రశ్నకు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి జవాబిస్తూ, తుంగభద్ర, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు విద్యుత్ కంట్రోలు బోర్డులు కలవనీ, పోతే రాష్ట్రంలోని మిగతా ప్రాజెక్టులన్నింటికీ కలిపి ఒకే బోర్డు వున్నదనీ, అంతేకాక యీ బోర్డుకు ఎలాంటి నిబంధనలు తయారు చేయకుండుటవల్ల ఇది దాదాపు మూలబడిపోయిందనీ అన్నారు.

బౌద్ధస్థూపం

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా అప్పనపల్లి గ్రామంలో బౌద్ధ స్థూపం కల ప్రదేశాన్ని ప్రభుత్వం స్

అనకాపల్లి కళాశాల సభా భవనం

అనకాపల్లి, నవంబరు 22

అనకాపల్లి విద్యావర్ధక సంఘం వారి కళాశాల సభాభవనానికి ఈనెల 18వ తేదీన స్థానిక విద్యాశాఖ మంత్రి డి. సుందరయ్యగారు శంకుస్థాపన చేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పుప్పల వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. సభా భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 85 వేల రూపాయలు యిచ్చింది. మొత్తం 65 వేల రూపాయల ఖర్చుతో భవనాన్ని నిర్మిస్తారు.

రేడియో

శుక్రవారం, నవంబరు 28

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 హైద్రాబాదవలె; 7-45 గాంధీపర్వ, మధ్యాహ్నం: 1-0 గాత్రసంగీతం; 1-30 వాద్యసంగీతం; 1-50 తె. వా; 3-0 మా. బా. విద్యార్థులకు; 3-30 కథంతలా ఆనందరావు; 3-45 హైద్రాబాద్ నుండి రిలే; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మద్రాస్ నుండి రిలే; 9-15 హైద్రాబాద్ నుండి రిలే; 9-50 కథంతలా ఆనందరావు; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ (ఖ)

ఉదయం: 6-30 సుప్రభాతం; 7.0 తె. వా; 7-15 వాద్యబృందం; మధ్యాహ్నం: 12-30 జాలారి అరుంధతి; 1-0 కయొలికయొక్క శేషము; 1-30 వీణ; 1-50 తె. వా; 2-20 సింగరాజు సూర్యనారాయణరాజు; 3-0 విజయవాడనుండి రిలే; 3-30 విశాఖసంగీతం; 3-45 ఉ. పా విద్యార్థులకు; సాయంత్రం: 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7.0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 గ్లాటకసంగీతం; 9-15 విశాఖపాట్నం నాటకం; 9-30 లలిత సంగీతం; 11-0 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, నవంబరు 26

[మధ్యాహ్నం 2 గం॥ 1 వరకు]

బంగారం ధరలు

వేలిమి: పాట్లా	118	8 0
మూట	112	8 0
నవరత్న	75	0 0
కొండి: 100 తులముల	186	0 0
తులము	1	14 6

ధాన్యం ధరలు

24 పెంటు	రు. 30	0 0
కంకణాలు	28	8 0
12 పెంటు	27	8 0
అక్కర్లు	26	12 0
కనుము	26	12 0
కొబ్బరి	26	0 0

బియ్యం ధరలు

24 పెంటు	రు. 71	0 0
కంకణాలు	64	0 0
12 పెంటు	61	8 0
అక్కర్లు	61	0 0
కనుము	60	8 0
కొబ్బరి	60	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ	49	8 0
కందులు	64	0 0
పచ్చపెసలు (పెట్టిన)	61	0 0
పెసలు (తేలాలి)	58	0 0
పెసలు (పంజాలు)	51	8 0
ధనియాలు (26 పౌండాలు)	24	0 0
ఉలవలు	52/-	54 0 0
ఆముదాలు	42	8 0
పంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె డబ్బా	40	12 0
నెల్లూరి చుడుగు	11	8 0
బెల్లం పాకది	4-0-0	5 12 0
మిర్చి ,,	19-/	24 8 0
పసుపు ,,	1-6/-	2 10 0
చింతపండు ,,	5-0-0/-	6 8 0
నువ్వులనూనె ,,		84 0 0
వేరుశనగపప్పు 177 పౌ		
జగ్గయ్యపేట కొత్తపప్పు	58	8 0
కోదాడ	58	0 0
నూనె చుడుగు	17	0 0
,, కేజీ 160 పౌనులు	21	10 0
కొబ్బరికాయలు 1000 పౌటా	225	0 0
,, కొత్త	183	0 0
నంచులు 100	101	12 0
డిటో ఫార్వర్డు నవంబరు	94	4 0
కిరుదు 1 వ పట్టు	10	0 0
కిరుదు 2 వ పట్టు	11	8 0

అంటువ్యాధులకు ఒక్క తాలూకాలో 5 వేలమంది బలి

ప్రభుత్వ బాధ్యతారహిత వైఖరిని నిరసిస్తూ వరంగల్లు కమ్యూనిస్టు మహాసభ తీర్మానం

వరంగల్లు, నవంబరు 24

కలరా, స్మాల్‌పాక్సు వల్ల ఈ సంవత్సరం ఒక్క వరంగల్లు తాలూకాలో 5 వేలమంది మరణించారు. ఈ అంటువ్యాధుల నివారణకి ప్రభుత్వ పక్షి చేయకపోగా ఉపేక్ష వహించిన రాష్ట్రప్రభుత్వ బాధ్యతారహిత వైఖరిని నిరసిస్తూ వరంగల్లు తాలూకా కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

వరంగల్లు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కృతీయ మహాసభ నవంబరు 15, 16 తేదీలందు పెనుమిళ్లగొండి గ్రామంలో అతివైభవంగా జరిగింది. మహాసభకు శ్రీ యల్. వెంకట్రామయ్య, చల్లా నారాయణరెడ్డి, అల్మీరు తుకారాంగార్లను అధ్యక్షవర్గంగా ఎన్నుకొన్నారు.

జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణగారు వెంకాను ప్రతిష్ఠించారు.

శ్రీ యస్. రామనాథం (ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు) గారు మహాసభను ప్రారంభిస్తూ, అమృతకలశ మహాసభ రాజకీయ, నిర్మాణ తీర్మానాలు వివరించారు.

తర్వాత శ్రీ తీగల సత్యనారాయణగారు పార్టీ నిబంధనావళి, జిల్లా ఉద్యమ పరిస్థితుల్ని వివరించారు.

తర్వాత తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ యస్. మోహన్ రావు తాలూకా కమిటీ నివేదిక ప్రవేశపెడుతూ ద్వితీయ పార్టీ మహాసభ నుండి నేటివరకు అంటే మూడు సంవత్సరాల పార్టీ కార్యకలాపాలను సమీక్షించారు. మూడు సంవత్సరాల్లో పార్టీ పాల్గొన్న విజయాలను, లోపాలను, బలహీనతలను, ముందుకర్తవ్యాలను చూపెట్టారు.

మహాసభలో 100 మంది ప్రతినిధులు, 25 మంది పరిశీలక ప్రతినిధులు పాల్గొన్నారు. తాలూకా పార్టీ సభ్యత్వం దాదాపు 570.

నివేదికపై చర్చలో ప్రతినిధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కొన్ని సవరణలు ప్రతిపాదించారు. తాలూకా కార్యదర్శి సవరణలను ఆమోదిస్తూ చర్చను సమీక్షించిన తరువాత ప్రతినిధుల నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

మహాసభ ప్రారంభంలో తాలూకా బుర్రకథ సభ్యులు అయిన సింగం గ్రామ కార్మికుడు గట్టు రాములు, వెంకన్నగార్ల మరణానికి సానుభూతి తీర్మానాలు చేశారు.

తీర్మానాలు

లావుసీ భూములు పేదలకు పట్టా లివ్వాలని, పేదలను పేదలుగా చేయకూడదని, వ్యాపార పంటలపై సర్చార్జీల విధింపరాదని, అధిక వర్షాలవల్ల పుశాస కైస్తు పూర్తిగా దెబ్బతిన్నందున యీసంవత్సరం పుశాసరశాలకు మాఫీ యివ్వాలని మహాసభ తీర్మానించింది.

రైతులకు రెండు సంవత్సరాల నుండి తాటిచెట్లు పన్ను బట్వాడా చేయకుండావున్న ప్రభుత్వ సాంఘిక విధానానికి నిరసన తెలుపుతూ వెంటనే రైతులకు ఆ డబ్బు అందించాలని తీర్మానించారు.

తాలూకాలో ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతి, అక్రమాలు, నిరసిస్తూ మరొక తీర్మానం చేశారు.

వరంగల్లు తాలూకా పడమట ప్రాంతాని జన్మాంతాలూకా కొంతభాగానికి ఉపయోగపడే కండిరామూరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే పూనుకోవాలని, నిర్బంధ స్మాల్ సేవింగ్స్ పథకం తిలోదకాలిచ్చి ప్రజాయుక్తంగా ఇష్టపూర్వకంగా యిచ్చే పద్ధతిని ప్రోత్సాహపర్చాలని, దీనికి పోస్టాఫీసు సహకారం పొందాలని, గత సంవత్సరం సేవింగ్స్ కాంపైన్ లో రైతాంగానికి యింతవరకు అందనందుకు కారణాలు వివరించి బాధ్యులను శిక్షించాలని తీర్మానించారు.

[illegible] సంవత్సరం పార్టీ కార్యక్రమం మందుకు తీసుకు వెళ్ళడానికి రు. 10 వేల పార్టీ నిధి సమకూర్చాలని ప్రత్యేక తీర్మానం చేశారు.

తర్వాత 50 మందితో తాలూకా కౌన్సిల్‌ను, కార్యనిర్వాహకవర్గాన్ని, 5 మంది కల పెద్ద కేంద్రాలకు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కార్యనిర్వాహక వర్గం: యస్. మోహన్ రావు, పి. రాఘవరావు, రామకృష్ణారెడ్డి, చల్లా రాఘవరెడ్డి, టి. రాజారెడ్డి, టూర్యా, ఇప్పాయిగ్, యల్. వెంకట్రామయ్య, కె. రాఘవరావు.

శ్రీ గాదం బాబయ్య గారి సంతాపసభ

కొత్తపూడెం, నవంబరు 24

నిన్న యిచ్చట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులైన శ్రీ గాదం బాబయ్యగారి సంతాపసభ జరిగింది. సభకు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పర్సా సత్యనారాయణగారధ్యక్షత వహించారు.

శ్రీ బాబయ్యగారి గుణగణాలను కొనియాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చా పుల్లయ్య (యం. యల్. సి.) మొదలగువారు ప్రసంగించారు. శ్రీ పుల్లయ్య, శ్రీ జి. బాబయ్యని 18 సంవత్సరాలుగా తాము యెరుగుదుమనీ, అతని మరణం కార్మికవర్గానికి తీరని నష్టం కలిగించిందనీ అన్నారు. ఇంకా ఇలా అన్నారు.

శ్రీ జి. బాబయ్యగారు ప్రతీదమయాన్ని తెలుసుకొనుటకై ప్రయత్నించేవారు. ఏదైనా వార్త తెలుసుకోవలసి వస్తే వెంటనే చెప్పేవారు. వివరాలు తెలుసుకోవలసివస్తే దైర్యం తెచ్చి వివరంగా తెలిపేవారు. వారి ఆదర్శం ప్రతి ట్రేడ్ యూనియన్ కార్యకర్త అలవర్చుకోవాలి. వారి మరణం పట్ట భారతదేశంలోని 14 లక్షల కార్మికుల పక్షాన, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కార్మికుల పక్షాన వారి కుటుంబానికి గాఢ సంతాపాన్ని, దుఃఖాన్ని తెలియజేస్తున్నాను" అని దస్తూరితో అన్నారు.

కార్మికులందరూ విశ్వంగా యూనియన్ లో చేరి ఆదర్శప్రాయులైన శ్రీ డి. శేషగిరి, జి. బాబయ్యగారల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని, శ్రీ బాబయ్యకు జోహార్లర్పిస్తూ ముగించారు.

తరువాత యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కొమరయ్యగారలు ఉపన్యసించారు. కాంగ్రెస్ జనరల్ మేనేజర్ శ్రీ సర్దుండ్కర్, పర్సనల్ మేనేజరు శ్రీ భాస్కరాచారిగార్లు పంపిన సంతాపసందేశాలను సభలో చదివి వినిపించారు.

రూర్కి విశ్వవిద్యాలయంవారు యింజనీరింగ్‌లో డాక్టరేట్ పట్టా యిచ్చారు.

రామచంద్రపురం తాలూకాలో అధిక వర్షాలవల్ల చేలకు నష్టం

రామచంద్రపురం, నవంబరు 24

రామచంద్రపురం తాలూకాలో అక్టోబరు నెల మూడవవారంలో చేలు ఈనిన మీదుండగా అధిక వర్షాలు, గాలివల్ల చేలు పడిపోయి చాలాభాగం కంకులు పొట్టగా మారాయి.

తాలూకాలో కోతలన్నీ యు యీనెల 21, 22 తారీఖులనాటికి పూర్తికాలేదని. పనలన్నీ చేలలో వున్నాయి. వి త్తనాలు, కొన్ని లక్షల విలువచేసే వైద్య సర్వశాఖవారివైనాయి. మరలా విత్తనాలు విలువైన ధరలకు కొని చల్లవలసివుంటుంది. అంతేగాక పనలు నాలుగురోజులు నీళ్ళలో వుండటంవల్ల చాలా కంకులు రెల్లువిరిగి చాలా నష్టం వస్తుంది. అంతేగాక ముసకుశాల్వల ప్రక్కనుండే చాలా భూములలోని పనలు నిలువ నీటిపై తేలిపోయి కొట్టుకొనిపోయే ప్రమాద పరిస్థితిగూడా వచ్చింది.

ఈనెల 21, 22, తేదీలలో జరిగిన తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశంలో ఈ విషయమై చర్చించారు.

ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి, రైతులు తగిన నష్టపరిహారం పొందేట్లు చేయాలని తీర్మానించారు.

ప్రభుత్వం తక్షణ నిధులిచ్చి పంట నష్టమును అంచనావేసి ఆయా పరిస్థితులనుబట్టి రైతులకు ఈ క్రింది సౌకర్యములు కలుగచేయాలనికోరారు.

పన్ను రిమిషను యివ్వాలి, పేద రైతులకు వైద్య, విత్తనాలు ఉచితంగా యివ్వాలి, వచ్చే రెండవ పంటకు నీరు యిచ్చేటందుకు ఎక్కువ నష్టపోయిన గ్రామాలకు ప్రాధాన్యత యివ్వాలి, మొత్తం రైతాంగానికి పరపతి సౌకర్యాలు కలిగించాలి.

కాజ గ్రామంలో చేలు మునక

కాజ, నవంబరు 24

నిన్న తాలూకా కాజ గ్రామంలో గత అయిదురోజులనుండి పడిన భారీ వర్షాల మూలంగా గ్రామంలోని చేలన్నీ జలమయమైనాయి. కోసిన చేలన్నీ పూర్తిగా నీటిలో నిండి వున్నాయి. వేల రూపాయల విత్తనాలు నీట మునిగిపోయాయి. పరిస్థితు లిలా వుండగా తాలూకనీరు కూడ పడుతుంది తున్నారు.

బొబ్బిలి విద్యుత్ సంస్థ

బొబ్బిలి, నవంబరు 20

మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు శ్రీకాకుళంజిల్లాలోని పరద ప్రాంత పర్యటనార్థం బొబ్బిలి వచ్చిన సందర్భంలో మునిసిపల్ కౌన్సిల్ తరపున చైర్మన్ శ్రీ ఆర్ సంగయ్య, వైస్ చైర్మన్ శ్రీ పలగల అప్పలస్వామి, 8 వ వార్డుకౌన్సిలరు శ్రీ సాలకొండల రావుగార్లు ఒక మెమొరాండమ సమర్పించారు. స్థానిక విద్యుచ్ఛక్తి కార్పొరేషన్ వారికి, మునిసిపాలిటీకి ఒక నిర్ణయమేమిటదని కార్పొరేషన్ యజమానులు ప్రజలకు కష్టంకలిగే విధంగా సంస్థను; ఉపయోగించుకొంటున్నారని అందువల్ల ప్రభుత్వం దానిని తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అక్కడివున్న స్థానిక శాసన సభ్యులు శ్రీ కోటగిరి సీతారామస్వామిగారు జోక్యం కల్గించుకోగా కొంత కలహం జరిగింది.

ప్రజలపక్షం కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలవైఖరి

కళ్ళేపల్లి, నవంబరు 22

నిడిగూడెంజిల్లా కళ్ళేపల్లిలో ఈ నెల 17 వ బహిరంగసభ జరిగింది. సభకు గుండెన్నపల్లి, ప్రబ్బాపురం, రాజరెడ్డిపల్లి, ధర్మారెడ్డిపల్లి మొదలగు గ్రామాలనుండి ప్రజలు పాల్గొనేందుకు వచ్చారు. 2000 మందికిపైగా సభలో పాల్గొన్నారు. శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు: "గత రెండు సంవత్సరముల కిందట జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన మరుక్షణంనుండీ రెండేళ్ళు ఇక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తాళంపడివుంది. ఉప ఎన్నికలందు కృషిచేసి కాంగ్రెసు వారు కార్మికుల కాంగ్రెసు కార్యాలయాన్ని తెరచి ఉపఎన్నికల్లో గెలిచిన రెండవరోజే దానిని తాళంవేసి ఎక్కడివారక్కడికి వెళ్లిపోయారు. కాని ఎన్నికల ఫలితాలలో వున్నప్పటికి గత రెండుసంవత్సరాలనుండి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ గతంలో ప్రజాసమస్యలపై ఎలా పనిచేసిందో అలాగే పనిచేస్తుంది."

14 ఎకరాలపై రు. 1400 లు పెనాల్టీ!

పెదపూడి, నవంబరు 20

[illegible] తాలూకా [illegible] పెద పూడిలో [illegible] గారి ఆధ్యక్షతన [illegible] కార్మికులు సమావేశం జరిగింది. తాలూకా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ కరుణాకరరావు, కార్యదర్శి శ్రీ కంటి నాగేశ్వరరావు (ఎం.ఎల్.సి) ఈ సభలో మాట్లాడారు.

గ్రామంలో పాడుచేయబడుతున్న అధ్యాయకరణీని ఎట్టేటు పోరంబోకు 14 ఎకరాలపై రు. 1400 లు పెనాల్టీ విధించడం చాలా అన్యాయమని, దాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ [illegible] గారు అధ్యక్షులుగా ఒకటి రెండు గారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పాలకవర్గ సమావేశం నిమిత్తం, బ్యాంకు మహాజనసభ ఈ నెల 15 న జరిగింది. బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఈ. బాలసిద్ధరాజు గారు అధ్యక్షత వహించారు. 16 మంది డైరెక్టర్లలోను, 11 మంది ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

రామన్నపేట తాలూకాలో సర్వేఅయిన ప్రాజెక్టులు

తక్షణం నిర్మించాలని తాలూకా కమ్యూనిస్టు మహాసభ అభ్యర్థన

రామన్నపేట, నవంబరు 24

"నీళ్ళిస్తే, మూసానది వంటి నీటి వనరులున్నచోటనే రైతాంగానికి నీటివసతి లేక మెంతో బాధపడుచున్నారు. ముఖ్యంగా సంగెం శివారులో ఉన్న నీరుపారుదల కాల్వను నిర్మించితే వేలకొలదుల భూమికాస్తు అయ్యేఅవకాశమున్నది. కుంటిసాకులు చెప్పి ప్రభుత్వం ఈ నీటివనరుల నిర్మాణానికి పూనుకోకపోవడం దారుణం. కాబట్టి వెంటనే ప్రభుత్వం సర్వే అయిన ఈ నీటి వనరులను ఇతర మెరక ఇరిగేషన్ పనులను పూర్తిచేయాలి" అని నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

రామన్నపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ కృతీయ మహాసభ ఈ నెల 16,17 తేదీలలో మోత్కూరు గ్రామములో జరిగింది.

మహాసభలో 110 మంది ప్రతినిధులు, 40 మంది పరిశీలక ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీయుతులు రాచ కొండ నారాయణరెడ్డి, బి. వర్ధనాచారి, కె. రామచంద్రారెడ్డి, మూర్యా మేలువంటి పార్టీ ప్రతినిధిగా శ్రీ జి. పిచ్చిరెడ్డిగార్లు మహాసభలో పాల్గొన్నారు.

మహాసభలో జాతీయ, అంతర్జాతీయ విషయాలపై అమృతకలశం కాంగ్రెసు తీర్మానములపై పార్టీ నిర్మాణముపై, పార్టీ సంబంధావళిపై, కార్యవర్గ సమీక్షపై చర్చలు జరిగినవి. శ్రీ బి. వర్ధనాచారిగారు పార్టీ సంబంధావళిపై, పార్టీ నిర్మాణంపై రిపోర్టు యిచ్చారు. శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ జి. పిచ్చిరెడ్డి పార్టీ నిర్మాణ విషయాలపై మాట్లాడారు.

తర్వాత 85 మందితో తాలూకా కౌన్సిల్, 7 గురితో తాలూకా కార్యవర్గము ఎన్నుకోబడినది. శ్రీ దూదిపాల సత్తిరెడ్డిని కార్యదర్శిగాను శ్రీ జి. రఘుపతిరెడ్డి సహాయ కార్యదర్శిగాను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. 17 వ తేదీ [illegible] బహిరంగసభకు 10 వేలమంది ప్రజలు వచ్చారు. శ్రీ దూదిపాల సత్తిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ బి. వర్ధనాచారిగారలు జాతీయ, అంతర్జాతీయ విషయాలపై ప్రసంగించారు.

కట్టెపుత్తి రాఘవరెడ్డిగారి బుర్రకథ, పిట్టల దొరసమం, సాధుకేసాల ప్రదర్శింపబడినవి. ప్రఖ్యాత సుంకర వాద్యంతో మధ్య మధ్య పాటలు వినిపించారు.

రెండవ సంవత్సర ప్రణాళికలో అంగీకరించిన [illegible] నల్లగొండమండి తోడ్రూరు గ్రామానికి చేయబడ్డ నిర్మాణానికి ప్రభుత్వం కార్యం చేయకుండా పూనుకోకపోవడం, పంటలు ఎండిపోతున్నందువల్ల రైతులు రద్దుచేయాలనీ మూడా తాలూకా మహాసభలో తీర్మానించారు.

హుజూరునగర్ తాలూకా కరువు పరిస్థితి

రైతు ప్రతినిధుల రాయబారం

హుజూరునగర, నవంబరు 20

నల్లగొండ జిల్లా కలెక్టరుగారిని హుజూరునగర తాలూకా కృషిసాయ దారుల సమస్యలు నివేదించిన రాయబారవర్గ ప్రతినిధులు ఈ నెల 18 న కలుసుకొని సమస్యలు జరిగిన విషయాలు వివరించారు. ఆ సమస్యలో ఏకగ్రీవంగా హుజూరు నగర తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలనికోరుతూ చేయబడ్డతీర్మానాన్ని ప్రతినిధివర్గం శ్రీ కలెక్టరుగారికి అందించారు.

ప్రభుత్వము వారికిచేసిన సూచనలు చేస్తానని కలెక్టరు అన్నారు.

ఈ రాయబారవర్గములో కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ పుచ్చా పుల్లయ్య ఏ. వాసుదేవరావు (ఏ. పి. సి. సి. సభ్యులు) అనుబండి లక్ష్మీనారాయణ (హు. న. తాలూకా రైతుసంఘ కార్యకర్త) వున్నారు.

జామ్-బక్

సమసర్చి మాన్పును!

మీకు జామ్-బక్‌ను నాకితే తదనంతర మంతా చెప్పండి. ఎందుకనగా, దానిలో ఎన్నదగిన మూలికా అంజనాలేగాక ఓషధులు గంధం, చర్మవ్రణాలకు తంగడి పొడి నొప్పులు, రోగ ప్రతిరక్షణ జామ్-బక్‌ను వాడండి. అయింట్‌మెంటు జామ్-బక్‌లో మీకు తక్షణ శమనము గలదును. దీనితో అంత గ్రాన్యులు మాదెలా లేవని గ్యారంటీ చేయబడినది.

పర్మ వ్యాధి నివారణకు, పర్మ సౌందర్యమునకు — జామ్-బక్ తప్పనిసరి లేని పక్షాన దాని పూయండి.

Zam-Buk

జామ్-బక్ మూలికా జామ్ మరియు పౌడరు కేవలం

ఇవి మీరు వ్యాపారులందరివద్దను దొరకును. [illegible] (లండన్) ప్రైవేటు లిమిటెడ్ వారిచే తయారయినది.

స్టోర్ ఏజంట్లు: దాదా & కో 88, నైనియప్పనాయక్ వీధి, మద్రాస్-3

యువజన సంఘానికై శ్రమదానం

నిజామాబాద్, నవంబరు 22

నిజామాబాద్ తాలూకా మాక్లూరు గ్రామంలో పక్రిద్ధ్ యాంపులో ఈ నెల 21 వ తేదీన యాంపులో వున్న రైతులు మహిళలు మొత్తం 40 మంది శిథిల యిళ్ళను పడగొట్టివేసి వచ్చిన రు 60-0-0 యాకర్జన సంఘ కార్యక్రమాలకు యిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులతో పాటు రైతులు 12 మంది స్త్రీలు పాల్గొన్నారు. కేవలం నిజాలతో అత్యుత్సాహంతో పూర్తిగింపుగా పెళ్ళి పరిశోధకోగారు. ఈ గ్రామంలో పార్టీ ఉద్యమాలకు పరిశోధకోయడం యిది మొదటసారి.

నారాయణపురం ఎగువ కాలువ

ముఖ్యమంత్రికి రైతుల విజ్ఞప్తి

యానంకోటు, నవంబరు 22

శ్రీకాకుళం జిల్లాలో నారాయణపురం ఎగువ కాలువ, యానంకోటు గ్రామ ప్రాంతాలనుండి పుట్టింది [illegible], మరి 35 గ్రామాలకు నీటి సరఫరా జరిగి, తద్వారా సుమారు పదివేల ఎకరాలలో అదనపు పంట పండగలదని నిన్న యిక్కడ రైతులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

ముఖ్య మంత్రిగారు సమాధానమిస్తూ, రైతులు విన్నవించిన యీ లోటుపాటు విషయమై తాను ఇంజనీర్లతో సంప్రతిస్తానని, అవకాశం ఉన్నంతవరకు తప్పక సహాయం అందగలదనీ చెప్పారు. అయితే లక్షలు అదనపు ఖర్చు అయినప్పటికి ప్రభుత్వం కనుక [illegible] చేయదనీ, అన్నారు.

యువజన సంఘానికై శ్రమదానం

నిజామాబాద్, నవంబరు 22

నిజామాబాద్ తాలూకా మాక్లూరు గ్రామంలో పక్రిద్ధ్ యాంపులో ఈ నెల 21 వ తేదీన యాంపులో వున్న రైతులు మహిళలు మొత్తం 40 మంది శిథిల యిళ్ళను పడగొట్టివేసి వచ్చిన రు 60-0-0 యాకర్జన సంఘ కార్యక్రమాలకు యిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులతో పాటు రైతులు 12 మంది స్త్రీలు పాల్గొన్నారు. కేవలం నిజాలతో అత్యుత్సాహంతో పూర్తిగింపుగా పెళ్ళి పరిశోధకోగారు. ఈ గ్రామంలో పార్టీ ఉద్యమాలకు పరిశోధకోయడం యిది మొదటసారి.

ప్రతి అవసరమునకు

హ్యూమ్ పైపులు



1. [illegible] ప్రత్యేక [illegible], [illegible], [illegible], [illegible] వల్లలు [illegible] హ్యూమ్ పైపులు ఉత్పత్తిచేయబడినవి.
2. హ్యూమ్ పైపులలో హోమోజీనియస్ పైపులు ఉత్పత్తిచేయబడినవి. అవి స్థిరముగా [illegible] వేయబడి [illegible] ఉపయోగించి [illegible] చేయబడిన ఉక్కు [illegible].
3. [illegible] కాంక్రీట్ పైపులు [illegible] ఉత్తమ [illegible] [illegible] [illegible].
4. [illegible] మీరు [illegible] [illegible] [illegible] పైపులు అత్యుత్తమమైనవి.

ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ, లిమిటెడ్.,

H. O. [illegible] రోడ్, [illegible], బొంబాయి-1.

[illegible] P. O. [illegible]

భూసంస్కరణలకై ఆందోళన

సిద్ధిపేటతాలూకాలో అనేక గ్రామాల్లో సభలూ రేగింపులు

సిద్ధిపేట, నవంబరు 25

మెదక్ జిల్లా సిద్ధిపేట తాలూకాలో ఈనెల 12 వ తేదీ నుండి 19 రోజులు పోతారెడ్డిపేట, పొన్నాల, అంకిరెడ్డిపల్లి, బందారం మొదలగు గ్రామాలలో జేలారి ప్రజలు రాష్ట్రప్రభుత్వం తెస్తున్న భూసంస్కరణల బిల్లు భూస్వాములకు రక్షణ కలిగిస్తోందని నిరసిస్తూ సభలూ, ఊరేగింపులు, ప్రదర్శనలు జరిపారు. ఈ ఆందోళన కార్యక్రమం తాలూకా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎ. గురవారెడ్డి (యం. యల్. సి.) శాసనసభ్యులు శ్రీ అనంతరెడ్డి, తాలూకా రైతు సంఘ కార్యదర్శి యం. సిరాజుద్దీన్, చిట్టాపురం పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి, కూర్మాపురపల్లి గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ [illegible] సురేందర్ రెడ్డి, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. బాలిరెడ్డిగార్లు పాల్గొని ఆంధ్ర ప్రదేశ్ బిల్లులోని లోపాలను ప్రజలకు వివరించారు. సభలలో తెలంగాణా భూసంస్కరణల చట్టాన్ని ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ వర్తింపచేయాలని తీర్మానాలు చేశారు.

రాత్రి శ్రీ ప్రత్తిగడప వెంకట్రావు రాజుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శులు శ్రీ హైమావతి లక్ష్మణస్వామి, శ్రీ రాఘవరెడ్డి, శ్రీ సుంకర వీరభద్రరావుగార్లు పుశస్యసించారు.

పరదబాధితులు ముఖ్యమంత్రి వాగ్దానం

అనకాపల్లి, నవంబరు 22

అనకాపల్లి మునిసిపాలిటీ ప్రారంభించనున్న నీటి సరఫరా పథకానికి బస్సుస్టాండు త్రయాణీకుల భవనానికి ఈ నెల 18 వ తేదీ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో కాంగ్రెసుపార్టీ సమావేశాలు జరిపారు. కమ్యూనిస్టుపార్టీవారు ప్రజాసంస్థల వారివారి కోరికలు తెలుపుతూ విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు సమాధానం చెబుతూ ప్రజలందరు వారి వారి కష్టాలను తొలగించుకోవాలని ప్రభుత్వం తనవంతైన పనులు చేస్తుందని చెప్పారు.

పరదలలో ఇసుకమేటలు వేసిన చిన్న రైతులకు పూర్తిగాను, పెద్ద రైతులకు సగందబ్బు ఇస్తామన్నారు.

స్టేషను మాస్టరు అరెస్టు

నర్సారావుపేట, నవంబరు 20

విజయవాడ నుండి గుంతకల్లుపోవు రైల్వేలైనులో నున్న మూసు మాకదేవరావు పేట తాలూకా సోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీకపర్ది సోదాచేసి, ఒకసీసా 8 గ్రాముల సారాయి పట్టుకొనినట్లు, స్టేషను మాస్టరును అరెస్టుచేసి జామీనుమీద వదలివేసినట్లు తెలిసింది.

ఈ స్టేషనుమాస్టరు శ్రీ ప్రయాణీకులను అల్లరి చేస్తున్నాడని రైల్వే అధికారులకు స్థానికప్రజలు పిటీషన్ పెట్టారు.

తిరుపూరు తాలూకాలో ఆందోళన

కంభంపాడు, నవంబరు 22

తిరుపూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం ప్రకారం కమ్రమ భూసంస్కరణల గురించి ఆందోళన జరపడానికై ఈ ల 18 వ తేదీ ఉదయం కంభంపాడులో 18 మందితో యాత్రారంభం చేసింది. పీటి కోయిలు, మూర్తి పాలెం, [illegible] పురం, పాత కొండూరు, కొండపాడు, అల్లీపురం, కంభంపాడు గ్రామాలలో పర్యటించారు. మరి రెండు [illegible] లలో [illegible] చేశారు. ఈ యాత్రలో [illegible] పాల్గొన్నారు. [illegible] ప్రజ

నెల్లూరు విద్యార్థుల సమ్మె ఉదంతంపై వాయిదాతీర్మానం

గలభాలకు విద్యార్థులు కారణం కాదని ముఖ్యమంత్రి వివరణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, నవంబరు 24

కిందటి నెల 24 – 25 తేదీల్లో నెల్లూరులో జరిగిన గలభాలకు కాడేలే కారణంకాని, విద్యార్థులెవరూ కారణంకాదనీ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభలో ఈవిషయమై వచ్చిన వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ చెప్పారు.

రంగంనుంచి విద్యార్థులు అప్పుడే వైదొలగారనీ, కాని కాడేలక్కడికి దేనికలాటాలేశారనీ ఆయన అన్నారు.

క్రిందటి నెల నెల్లూరులో విద్యార్థుల సమ్మె సందర్భంలో శాంతిభద్రతలు కొరవడ్డ పరిస్థితిని చర్చించాలని శ్రీ కె. వెంకటరెడ్డిగారు (నాం) వాయిదా తీర్మానం ప్రతిపాదించారు. ఈ గల్లోలాలకంతటికీ కమ్యూనిస్టులే కారణమని ఆయన ఆరోపించారు. సరిగా అదే సమయానికి డి.ఎస్.పి. పెలవుమీద వెళ్ళారనీ ఇందులోకూడా కమ్యూనిస్టుల వేలు వున్నట్లు తన కనుమానంగా వుందనీ ఆయన అన్నారు.

అంతట దీనిపై తన అభిప్రాయం చెప్పకలసిందని స్పీకరు ప్రతిపక్ష నాయకునికోరారు. తుదిరోజుల్లో జరిగిన గలభాకు కమ్యూనిస్టులకు ఎట్టి సంబంధములేదని ప్రతిపక్ష నాయకుడు చెప్పారు. కాలేజి ఫీజు తగ్గిస్తామని ముందు కాలేజి కమిటీవారు హామీనిచ్చి తర్వాత దాన్ని భగ్నం చేశారు. అదే విద్యార్థుల ఆందోళనకు మూలకారణం. ఈగలభాకు కమ్యూనిస్టుల కారణమో కాంగ్రెసులోని ఒక గ్రూపు కారణమో విచారణ జరిపిస్తే తేలుతుంది. పైటుచేసిన కొన్ని దౌర్జన్యకారపూరిత, ఆధారరహిత ఆరోపణలతో ఇక్కడకూడా శాసనసభలో కట్టిపడటం శోచనీయం అని శ్రీ సుందరయ్యగారన్నారు.

సమ్మె చివరి రెండురోజుల్లోనూ పరిస్థితులు అసహ్యంగా పరిణమించడానికి కారణం కాలేజి కమిటీ వారి కాదాన భంగమేనని శ్రీ దివి కొండయ్య చాదరిగారన్నారు. అధికారులు ఇతరులు సమయస్ఫూర్తి ప్రదర్శించి వుండకపోతే పరిస్థితులు వినమించివుండేవన్నారు.

శ్రీ ఎల్లసుందారెడ్డిగారు (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రసంగిస్తూ అప్పుడు కలెక్టరు రాజీ పడదర్చడానికి ప్రయత్నించారన్నారు. అధికారులు ఇతరులు సమయస్ఫూర్తి ప్రదర్శించి వుండకపోతే పరిస్థితులు వినమించివుండేవన్నారు.

శ్రీ ఎల్లసుందారెడ్డిగారు (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రసంగిస్తూ అప్పుడు కలెక్టరు రాజీ పడదర్చడానికి ప్రయత్నించారన్నారు. అధికారులు ఇతరులు సమయస్ఫూర్తి ప్రదర్శించి వుండకపోతే పరిస్థితులు వినమించివుండేవన్నారు.

మోసం అన్న పదానికి ముఖ్యమంత్రి అభ్యంతరం చెప్పగా శ్రీ ఎల్లసుందారెడ్డిగారు ఆపదాన్ని ఉపసంహరించుకొన్నారు.

ఈ వాయిదా తీర్మానానికి అవసరం ఏదీ కనిపించడంలేదని ముఖ్యమంత్రి అన్నారు.

అప్పుడు జరిగిన గలభాలో విద్యార్థులు రంగంలో లేరన్నారు. నాటి సంఘటన మన అందరికీ కూడా తలవంపులన్నారు. సరిగా అదే సమయానికి పెలవుపెట్టిన డి. ఎస్. పి చర్యను గురించి ప్రభుత్వం విచారణ జరిపిస్తుందన్నారు. విద్యార్థులు కాలేజీకి వెళ్ళాలని ఫీజు హెచ్చింపు సమస్యను వారి తలిదండ్రులు మాస్టారనీ తిన సలహాఅన్నారు. ఇప్పుడీ విషయంపై ఏలాంటి చర్చ జరిగినా అది పరిస్థితినివినమింప చేస్తుందన్నారు.

స్పీకరు వాయిదా తీర్మానాన్ని తోసివేశారు.

ఇత్తడి బేడలు

హైదరాబాదు, నవంబరు 25

ఇత్తడి బేడలను తీసుకొని వాటికి బదులుగా మంచి డబ్బు విక్రయించాలని ప్రజలకు తోడ్పడవలసిందిగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు, జిల్లా ట్రెజరీ ఆఫీసర్లకు, హైదరాబాదు స్టేట్ బ్యాంకు వారికి ఉత్తర్వులిచ్చింది.

ఈ ఇత్తడి బేడలు ఈ సంవత్సరాంతంవరకు చెల్లుతాయి. (వి. వి.)

దశాంశ నాణాల్లో కోర్టు ఫీజు

హైదరాబాద్, నవంబరు 25

డిసెంబరు ఒకటవ తేదీ నుంచి కోర్టుఫీజును దశాంశ నాణాల్లో తీసుకోవలసిందని ప్రజలకు నెలియజేస్తూ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. (వి. వి.)

పాట్నాలో భూకంపం

పాట్నా, నవంబరు 25

పాట్నాలో నేటి ఉదయం 9½ గంటలకు కొద్దిపాటి భూకంపం కలిగింది. ఎలాంటి నష్టమూ జరగలేదని తెలుస్తున్నది.

భారత-నేపాల్ సరిహద్దు పట్టణం రాక్సాల్‌లోనూ, ముజఫర్, మెనిహార్ పట్టణాల్లోనూ కూడా నేడు భూకంపాలు వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ పట్టణాల్లో ప్రజలు యిళ్ళనుండి రోడ్లమీదకువచ్చారత్తాన. ఇక్కడకూడా ఎలాంటి ధన, ప్రాణ నష్టాలు జరగలేదు.

అవినీతికి కారకులెవరు?

శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాదు, నవంబరు 25

అవినీతికి కారకులెవరు? ప్రజలా ప్రభుత్వాధికారులా? అనే విషయంమీద నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నా సమయంలో చాలసేపు చర్చ జరిగింది.

పోలీసు శాఖలో అవినీతిని తొలగించడానికి తగు చర్యలు ప్రారంభించామన్నామని హోంమంత్రి రంగారెడ్డిగారు చెప్పారు. దానివైన అనేక ఉపప్రశ్నలువచ్చి పడ్డాయి.

ప్రశ్న: పోలీసుల్లో ఉన్న అవినీతిని నీతిగా మార్చేటందుకు తీసుకొంటున్న చర్యలేమిటి?

జవాబు: డిపార్టుమెంట్ విచారణ, సి ఐ డి విచారణ, ట్రిబ్యునల్ ద్వారా అరికట్టడానికి ప్రయత్నం జేస్తుంది.

ప్రశ్న: మద్యనిషేధ శాఖను పోలీసులకు యిచ్చిన తర్వాత అవినీతి పెరిగిందా? తరిగిందా?

జవాబు: ప్రజలు అవినీతి పెరిగింది. పోలీసుల అవినీతి పెరగనూలేదు; తరగలేదు. అవినీతిని తగ్గించడం విషయంలో ప్రజల సహకారం ప్రభుత్వానికి లేదు.

ప్రశ్న: ఈ అవినీతిని గురించిన విచారణలు చాలాకాలంగా సాగుతున్నాయా?

జవాబు: ఆర్నెల్లలోపుగా పూర్తి చేయాలని చెప్పాము.

అనంతరం అంచం రెండు రకాలు: ప్రజల స్వలాభం కొరకు ఇచ్చే లంచాలు; ప్రభుత్వోద్యోగులు పనులు త్వరగా చేయకుండా అంచం తీసుకొని పనిచేయడం. రెండవది చాలాతక్కువ. కాని మొదటిది తగ్గలేదు. ప్రజలు ప్రభుత్వోద్యోగులు ఇండ్లకు పోయి వారి జేబుల్లో డబ్బు పెట్టుతున్నారు. దీన్ని రూపుమాపడానికి ప్రభుత్వం ప్రజలకు నీతులు బోధిస్తోంది.

ప్రశ్న: అవినీతిని గురించి సమాచారం తెలిసినవారికి ప్రభుత్వం రక్షణ యిస్తుందా? వారి కొంపలు తగలబడకుండా రక్షణకల్పిస్తుందా?

జవాబు: తప్పకుండా ఇస్తాము. కొంపలు తగులబెట్టిన విషయం శాసనరిపోర్టు రాలేదు.

ప్రశ్న: మద్యనిషేధం చక్కగా సాగకపోవడానికి కారణం పోలీసులే. వారు కాగి నేరస్తులకు రక్షణ యిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి తెలుసునా?

జవాబు: ప్రజల స్వార్థం కోసం అంచం ఇస్తూవుంటే పట్టడం కష్టం

ప్రశ్న: ప్రజలే ప్రోత్సహించి అంచం యిస్తున్నారని మంత్రిగారు అంటున్నారు. కాని మద్యనిషేధం విషయంలో ప్రజలకూ, పోలీసులకూ బాధ్యత ఉంది.

జవాబు: సెలవు 18 వేల కేసులు వస్తున్నాయి. పోలీసు లెక్కలో అవినీతికి పాల్పడిన ఉదంతం లేదు.

ప్రశ్న: లేదండి! మొన్న ఒక పోలీసును డిస్మిస్ చేయాలని గవిన స్పెక్టరు సిఫార్సు చేశాడు కూడా.

జవాబు: కోర్టులో రుజువు కాకపోయివుండవచ్చును.

ప్రశ్న: ప్రజల్లో అవినీతి పెరిగిపోతున్నదనడానికి కొలమానమేమిటి?

జవాబు: నేను ప్రజల్లో అవినీతి పెరిగిపోతున్నదనిచెప్పలేదు. ప్రజల్లో అవినీతివుంది అని మాత్రమే అన్నాను.

ప్రశ్న: ప్రజలు తాగినప్పుడు పోలీసులు అరెస్టు చేస్తున్నారు. కాని పోలీసులు తాగినప్పుడు ప్రజలు అరెస్టు చేయవచ్చా?

జవాబు: ప్రజలు పట్టుకోవడంలేదు. పై అధికారులకు తెలిపితే వారు చర్య తీసుకొంటారు.

ఈ ప్రశ్నలు వేసిన వారంతా కాంగ్రెసు సభ్యులే అవడం దీనిలో విశేషం. (వి. వి.)

భారత పన్నుల విధానంపై అమెరికా సలహా

న్యూఢిల్లీ, నవంబరు 25

భారత పన్నుల విధానం ఎలావుండాలో అమెరికావారు సలహా యిచ్చిన మాట నిజమేనని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ నేడు రాజ్యసభలో అంగీకరించారు. అయితే ఈ సలహా యిచ్చింది అమెరికా ప్రభుత్వంవారనీ, ప్రపంచ బ్యాంకు సహకారసభకు అమెరికా నుంచి వచ్చిన ప్రతినిధులే నని ఆయన అన్నారు. మన పన్నుల విధానం చాలా జటిలంగావుందనీ, దాన్ని కొంత సులభతరం చేయవలసివున్నట్లు వారు చెప్పారనీ ఆయన వెల్లడించారు. అమెరికావారు ఇచ్చిన ఈ సలహా ఇప్పటి చర్చలోనే ఇచ్చారని కూడా అన్నారు.

ధనికులపై పన్నుభారం తగ్గించవలసిందని రెండేళ్ళ క్రితం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు బ్లాక్ అప్పటి ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారికి లేఖ వ్రాసిన విషయాన్ని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ఈ సందర్భంలో పేర్కొన్నారు. ప్రస్తుత సలహా కూడా అదే ధోరణిలో వుందా అని ఆయన ప్రశ్నించగా దానికి మంత్రి ఏమీ జవాబివ్వలేదు. (వి. వి.)

విలీనీకరణపై బ్రిటిష్ మంత్రివర్గం చర్చ

లండన్, నవంబరు 25

నేడు సమావేశమైన బ్రిటిష్ మంత్రివర్గం ఘనా, గినియాల విలీనీకరణ సమస్యను కూడా చర్చించిందని తెలుస్తున్నది.

ఘనాప్రధాని డాక్టర్ నక్రూమా పంపిన సందేశానికి త్వరలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ జవాబు పంపగలరని యిక్కడ రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ జాదవేంద్ర జాదవ్ పంజాబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విళంబినామ సంవత్సర

దాంత్రమాన కార్తీక మాసం

బహుళ పాడ్యమి మ. 3-34

రోహిణి సా. 4-4

ఖిలాయ్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలు

లోక్ సభలో శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25

ఖిలాయ్, రూర్కెలా ఉక్కుకర్మాగారాలకు అవసరమయిన యంత్రసామగ్రిలో మూడింట రెండువంతులు నిర్మాణకేంద్రాలకు చేరాయని, ఈ రెండు కర్మాగారాల్లోనూ కోక్ ఉత్పత్తి వచ్చే నెలలో ఆరంభమవుతుందని ఉక్కు, సముద్ర శాఖల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

హిందూస్థాన్ స్టీల్ ప్రయివేటు లిమిటెడ్ వార్షిక నివేదికపై నేడు లోక్ సభలో జరిగిన చర్చలో జోక్యం చేసుకొని శ్రీస్వర్ణసింగ్ యింకా ఇలా అన్నారు:

"ఖిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాల నిర్మాణం జోరుగానే సాగుతోంది. అయితే దుక్కు యినుము ఉత్పత్తి ఈ కర్మాగారాల్లో ప్రారంభం కావటానికి అనుకున్న దానికంటే రెండు మూడు నెలలు ఆలస్యం కావచ్చు. (దుక్కు ఇనుము ఉత్పత్తి యీ సంవత్సరాంతంలో ప్రారంభించాలని మొదట్లో అనుకున్నారు) ఏమైనా ఖిలాయ్, రూర్కెలా కర్మాగారాల్లో మొదటి బ్లాస్ట్‌ఫర్నేస్‌ల నిర్మాణం వచ్చే నెలాఖరుకు పూర్తి కాగలదనే నేను భావిస్తున్నాను. దుక్కు ఇనుము ఉత్పత్తికూడా త్వరలో ప్రారంభించగలమని భావిస్తున్నాను" అన్నారు.

పబ్లిక్ రంగంలో ఖిలాయ్, రూర్కెలా దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాల నిర్మిస్తున్న హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ సంస్థ కేంద్ర ప్రభుత్వసంస్థ.

ఉక్కు కర్మాగారాల నిర్మాణ వ్యయం గురించి ప్రస్తావిస్తూ శ్రీ స్వర్ణసింగ్ ఇలా అన్నారు: ఖిలాయ్ కర్మాగారానికి 181 కోట్లు, రూర్కెలాకు 170 కోట్లు, దుర్గాపూర్‌కు 138 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయం అవుతుంది.

అయితే ద్వితీయ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి ఈ వ్యయంలో అధికభాగం ఈ కర్మాగారాలద్వారా రాబట్టగలుగుతాము. అని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

తొలుత ప్ర.సో. పార్టీ సభ్యులకరం మాట్లాడుతూ, పబ్లిక్ రంగంలోని ఉక్కు కర్మాగారాల నిర్మాణంలో జరుగుతున్న లోటుపాట్లను దిద్దుబాటు చేయటానికి పార్లమెంటు సభ్యులు, నిపుణులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం నియమించాలని కోరారు.

పారిశ్రామిక వేత్త శ్రీ జి. డి. సోమాని మాట్లాడుతూ, మూడు ఉక్కు కర్మాగారాలకు మూడు ప్రత్యేక నిర్వహణ బోర్డులను నియమించాలని సూచించారు. అది సాధ్యంకాకపోతే, కనీసం హిందూస్థాన్ స్టీల్‌లిమిటెడ్ కింద మూడు అనుబంధ సంస్థలను స్థాపించాలని ఆయన అన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలు

పరీక్షల్లో తప్పటమే ప్రధాన కారణమని

ఉత్తరప్రదేశ్ విద్యామంత్రి

లక్నో, నవంబరు 24

ఉత్తరప్రదేశ్‌లో జనవరి 1956-మార్చి 1958 మధ్యకాలంలో పాతికమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకొన్నారనీ, పదిమంది అదృశ్యులయారనీ, మరొక ఏడుగురు విద్యార్థులు మానభంగం చేయబడ్డారని రాష్ట్ర విద్యామంత్రి రాష్ట్రశాసనమండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఉపప్రశ్నలకు మంత్రి జవాబు చెపుతూ ఆత్మహత్యలకు ప్రధాన కారణం పరీక్షలలో తప్పడమేనని చెప్పారు. ప్రేమకలాపాలు, కుటుంబ కలహాలుకూడా కొన్ని ఆత్మహత్యలకు కారణమని తెలిపారు.

నేతాజీ బోసు సమాధి సమీపాన తన చదువు పూర్తిచేసినతరువాత భారతదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొంటుందని తెలుస్తున్నది.

పాక్ యుద్ధ రంగానికు కాశ్మీర్ ప్రజలు జడవరు

కరణ్‌సింగ్ ఉద్ఘాటన

జలంధర్, నవంబరు 25

పాకిస్తాన్ చేసే యుద్ధ రంగానికు కాశ్మీర్ ప్రజలు జంకబోరని జమ్మూ-కాశ్మీర్ సదర్ యువరాజ్ కరణ్‌సింగ్ నేడొక సందర్భంలో అన్నారు.

"పాకిస్తాన్ మా పొరుగుదేశం. దానితో స్నేహంగా ఉండాలనే మా కోరిక. అయితే వారి యుద్ధ ప్రలాపాలకు, బెదరింపులకు మేము జంకే ఘటాలంకాదు. సరిహద్దు మీదుగా మాపై ఎట్టి దురాక్రమణ చర్య జరిగినా మా భూభాగాన్ని ఏవిధంగా రక్షించుకోవాలో మాకు తెలుసు" అని ఆయన అన్నారు.

"మాదికేరాంగ విధానానికి పురాణి పంచశీల. పాకిస్తాన్‌తోనేగాక అన్ని దేశాలతోను శాంతి, స్నేహసహకారాలనే మేము అభిలషిస్తున్నాం. అయితే అదేసమయంలో మా భూభాగానికి ఎట్టిప్రమాదం వాటిల్లినా దేశరక్షణకు దీక్షాబద్ధులమై వున్నాం" అని కూడా కరణ్‌సింగ్ అన్నారు.

పాకిస్తాన్‌లో ఏం జరుగుతుందో తమకేమీ పట్టదని, అయితే అక్కడి పరిణామాల్ని మాత్రం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తుంటామని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

సరిహద్దుల్లోవున్న కాశ్మీర్ ప్రజలకు పైకి కేవలం అమాయకమని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని భారత రాజ్యాంగంలో విస్పష్టంగా పేర్కొనడం జరిగిందని కరణ్‌సింగ్ పునరుద్ఘాటించారు. "ఒకవేళ కాశ్మీర్ కు, భారతదేశంలోని యితర రాష్ట్రాలకు ప్రతిపత్తి విషయంలో ఏమైనా భేదం వుంటే అది కేవలం చారిత్రక పరిస్థితులమీద ఆధారపడి మాత్రమే అన్యథా కాదు. ఇతర రాష్ట్రాలకు కలిసే భారతప్రభుత్వంనుండి మాకూ అప్పులుగాని, యితరత్రా సహాయంగాని లభ్యమయింది. కాశ్మీర్ కు, కేంద్రానికి మధ్యనున్న ఆర్థిక సంబంధాలు, కేంద్రానికి యితర రాష్ట్రాలకు వున్న సంబంధాలలాంటివే. మాకై ప్రత్యేక ఆర్థిక విధానమంటూ ఏమీ లేదు.

"రాజ్యాంగరీత్యా మాట్లాడాలంటే ఈనాడు కాశ్మీర్‌లో ఎట్టి అత్యవసర పరిస్థితి ఏర్పడలేదనే చెప్పాలి. ఇక రాష్ట్రంలో ప్రవేశించడానికి పర్మిట్ పద్ధతి అంటారా, దానికి ప్రత్యేక కారణాలున్నాయి. యుద్ధ విరమణ ప్రాంతం వుండేవుంటుందా. మా భూభాగంలో సగం విశేష ఆక్రమణక్రింద వుంది. న్యాయతహా మాకు చెందిన ఈ భూభాగాన్ని మేం వదులుకోబోము. ఈ పరిస్థితుల దృష్ట్యా దేశ భద్రతకోసం కొన్ని చర్యలు తీసుకోక తప్పదు మరి.

"ఇక భాషా వివాదం సమస్య. కాశ్మీర్‌లో భాషనుగూర్చి వివాదమే లేదు. ఉర్దూ రాష్ట్రభాషగావుంది అయితే జాతీయభాషగా హిందీకి వుండాల్సిన ప్రతిపత్తి యితర రాష్ట్రాలలో వలెనే యిక్కడ కూడా వుంది. హిందీ భాషా వ్యాప్తికై కాశ్మీర్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని యువరాజ్ కరణ్‌సింగ్ అన్నారు.

భీమా ఉద్యోగుల బోనసు సమస్య

న్యూఢిల్లీ, నవంబరు 25

జీవితభీమా కార్పొరేషను ఉద్యోగులకు 1956 నుంచి బోనసు ఇవ్వడం లేదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బలిరాంభగత్ రాజ్యసభలో చెప్పారు.

జాతీయ కరణకు పూర్వం చాలా భీమా కంపెనీలు బోనసు ఇస్తూవుండేవనీ, కాని కార్పొరేషనుకు లాభాపేక్షలేదు గనుక బోనసు ఇవ్వడానికి వీల్లేదనీ అన్నారు.

"స్టేట్ బ్యాంకునుకూడా జాతీయం చేశారు కదా మరి. అది బోనసు ఇస్తున్నది" అని ప్రతిపక్షవారు ప్రశ్నించారు. భీమా కంపెనీలను జాతీయం చేసేముందు ఉద్యోగుల సౌకర్యాలను వేటినీ తగ్గించబోమని అప్పటి ఆర్థికమంత్రి కృష్ణమాచారిగారు వాగ్దానం చేసిన విషయాన్ని గుర్తుకుతెచ్చారు. కాని దానికి మంత్రి సమాధానంఇవ్వలేదు. (వి. వి.)

అణ్వస్త్రపరీక్షల శాశ్వత నిషేధపు యోడంబడిక

అమెరికాకుదుర్చుకోవాలని అమెరికన్ శాస్త్రవేత్తల సంస్థ డిమాండు

వాషింగ్టన్, నవంబరు 24

విశ్వమానవజాతిని సమూలంగా తుడిచిపెట్టడానికి శాలలున్నన్ని అణ్వస్త్రాల నిలవ నేడు ఆయా దేశాలన్నిటి వద్దా కలిపి ఉన్నదనిఅమెరికాశాస్త్రవేత్తల సమాఖ్యకౌన్సిల్ వారు నేడు వాషింగ్టన్‌లో ప్రకటించారు. అణ్వస్త్రపరీక్షలను పూర్తిగానూ, శాశ్వతంగానూ మానివేయడానికి అమెరికా అంగీకరించాలనికూడా ఈ ప్రకటనలో వీరు కోరి చెప్పారు.

ఈ శాస్త్రవేత్తల సమాఖ్య శాఖలు అమెరికాలో దేశవ్యాప్తంగా ఉన్నాయి. ప్రపంచ శ్రేయోభిలాషులూ, విజ్ఞానశాస్త్రవిదేకుల సంబంధాలను గురించి ఈ సంస్థ ప్రధానంగా ఆసక్తి చూపుతూంది.

శాంతి కాముక దేశాలకు పాక్ ఘటనల ప్రమాదం

శ్రీ గోపాలన్ హెచ్చరిక

జైపూర్, నవంబరు 25

పాకిస్తాన్‌లో వచ్చిన సైనిక తిరుగుబాటు కేవలం పాకిస్తాన్ ప్రజలకే కాకుండా శాంతి కాముక దేశాలన్నింటికి ప్రమాదకర సంఘటన అని లోక్ సభలోని కమ్యూనిస్టు పక్ష ఉపనాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

పాక్ ప్రజల స్వేచ్ఛకు విఘాతం కల్గిందని, ఇందుకు భారత ప్రజలెంతగానో బాధపడుతున్నారని ఆయన అన్నారు. భారత పౌరుల్ని దొంగతనంగా ఎత్తుకపోతున్నారు, భారత విమాన కార్యాలయంపైకి దాడిచేశారు, మరోవైపున సరిహద్దు సంఘటనలకు ఎడతెరిపి లేదు అని శ్రీ గోపాలన్ అన్నారు.

అటువంటప్పుడు భారతదేశం చేతులు ముడుచుకు కూర్చోలేదని, ఈ విషయం— భారత ప్రభుత్వం జాగ్రత్తగా వుండాలని ఆయన అన్నారు.

'ప్రజల్ని సమీకరించాలి'

"మనం ప్రజల్నందర్ని పెద్ద ఎత్తున సమీకరించాలి. పాకిస్తాన్ నుండి వస్తున్న ప్రమాదానికి ఆ దేశానికి అనేక విధాల సహకారం చేస్తున్న అమెరికా, బ్రిటన్‌లకు నిరసన తెలుపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరాలి. పాకిస్తాన్ కు అమెరికా అందించే ప్రతి పైలెట్, రుపాకి, టాంకు, యుద్ధ నౌక, బాంబర్లు- భారత ప్రజలకు, స్వాతంత్ర్యానికి దేశసార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టినట్లుగానే భావిస్తున్నామని భారత ప్రభుత్వం అమెరికాకు స్పష్టపర్చాలి. భారత దేశంపట్ల అమెరికాకు స్నేహభావమే గనుక వున్నట్లయితే, అమెరికా పాకిస్తాన్‌కు అందిస్తున్న సైనిక సహాయాన్ని నిలుపుదల చేసి సంహారంలో పలసిందిగా కూడా భారత ప్రభుత్వం స్పష్టపరచాలి వుంది" అని శ్రీ గోపాలన్ పేర్కొన్నారు.

అణ్వాయుధాల దాడి జరిగితే దాని నుండి రక్షించుకొనే మార్గం ఏదీ ఇప్పటికి లేదనీ, బహుశా ఇరవయేడుకూడా ఉండబోదనీ ఈ కౌన్సిల్ వారు తమ ప్రకటనలో హెచ్చరించారు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల విషయమై జెనీవాలో సోవియటు ప్రతినిధులతో జరుపుతూన్న సమావేశంలో అన్నిరకాల అణ్వస్త్రాల పరీక్షలనూ శాశ్వతంగా మానివేయడానికి అమెరికా అంగీకరించాలని కూడా వీరీ ప్రకటనలో కోరి చెప్పారు.

అణ్వస్త్రపరీక్షలు చాటుమాటుగా జరుగుచున్నదీ లేదీ కనిపెట్టడానికి తగిన అజమాయిషీ ఏర్పాట్లను ఒక నిర్లక్ష్యవధిలో అమలు జరపాలన్న ఒక్క సమస్య మాత్రమే ఈ ఒడంబడికకు ఉండాలనీ, ఇంకేలాంటి షరతులూ ఉండకూడదనీ వీరు పేర్కొన్నారు.

కావలెను

మాచే తయారు చేయబడిన హంస మార్కు తెల్ల బంపములు, నీమమున్నములు అమ్మటకు ప్రతి పట్టణమునందును, ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను. ఇండియన్ కెమికల్ అండ్ సిరామిక్ యిండస్ట్రీస్, విజయవాడ - 2.

చిట్ టెండరు నోటీసు

దిసౌత్ వల్లూరుకోఆపరేటివ్ మార్కెటింగ్‌సొసైటీలిమిటెడ్

మచిలీపట్నం: కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, సోమవల్లూరు గ్రామములో గోడౌను భవనము నిర్మించుట.

పై నుదహరించిన పనికి సీలుచేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు ఫారములో కార్యదర్శి శ్రీ అనిదమ సీతారామశర్మచే ది 28-12-58 తేదీ పొయింత్రం గం 4 లవరకూ తోట్లవల్లూరులోని సంఘకార్యాలయములో తీసుకొనబడును. మిగతా వివరములు సెక్రటరీగారి వ్రాసికొనుకోవలెను.

1. టెండరు ఫారము ఖరీదు రు. 15/-
2. ప్రథమ ధరావతు రు. 700/-
3. అదనపు ధరావతు రు. 700/-
4. టెండరు డాక్యుమెంట్లకు వర భాగము ఆఖరు తేదీ 8-12-58.
5. టెండరు ఫారము అమ్మబడు తేదీ 15-12-58

మూరపనేని వెంకటరామారావు, అధ్యక్షులు, తోటవల్లూరు, 20-11-58.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా పామర్రు పంచాయితీలో యీ క్రింది పనులు చేయుటకు సీలుచేయబడిన టెండర్లు ది 8-12-1958 సోమవారం సాయంత్రం 4 గంటలవరకు యీ క్రింద సంతకము చేసినవారిచే పామర్రు పంచాయితీ ఆఫీసులో తీసికొనబడును. ఆ దినమే సాయంత్రం 4-30 గంటలకు చేరిన టెండర్లన్నియు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. ఇతర వివరములు యీ ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

పనుల వివరము	ఎస్టిమేటు మొత్తం	హెచ్చించబడిన డిపాజిట్టు
1. నూయి త్రవ్వుట - 1	రు. 850	రు. 20/-
2. రోడ్డు పనులు - 13.	రు. 11,970	రు. 615/-
3 యీ పంచాయితీకు పిల్లలపార్కు సామాను సప్లయి చేయుట సమూహ	రు. 1,000	రు. 20/-
4. వెటరనరీ హాస్పిటల్ తన్నూ యీ ఆఫీసుకున్నూ ఫర్నిచరు సప్లయి చేయుట సమూహ	రు. 1,000	రు. 20/-
5. ముక్కులకు తెడుకు పేను బుట్టలు సమూహ	రు. 100	రు. 5/-
6. పంచాయితీ ఇన్ ఫ్లీయెంజా నిబ్బంధికి డ్రేస్సు సప్లయి చేయుట	రు. 700	రు. 20/-

పంచాయితీ ఆఫీసు, పామర్రు. ది. 24-11-1958

(సం.) కె. నందీశ్వరరావు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అతను ఎప్పుడూ మంచినే కోరుతాడు...

రామయ్య: భూషయ్యగారూ, విజయవాడనుండి ఎప్పుడొచ్చారు?

భూషయ్య: రాత్రేనండీ.

రా: మరి నే చెప్పింది ఏం చేసుకొచ్చారు? నూర్రిళ్ళుకూడా వస్తున్నాయి.

భూ: తెల్సుకొచ్చానండి. మార్కెటులో వున్నవాటిలో అన్నివిధాల వైతుకు ఉపయోగపడేదీ, ధర అందుబాటులో వుండేవీ రవ్వన్ ట్రాక్టర్లేనయ్యా. వీటిలో చిన్నది 14 హార్సుపవరు; ఖరీదు అమ్మకం పన్నుగాక రు. 5985 లు. పెద్దది 45 హార్సుపవరు; ధర అమ్మకం పన్నుగాక రు. 11,982 లు.

రా: ధర లయితే చవకగానే వున్నాయిగాని బాగా పనిచేస్తాయా?

భూ: ఆదేమిటయ్యా, ధరనుబట్టి పనిని అంచనా వేస్తామా? ఇదిగో చూడు ఆ చిన్నదివుందే అది 6, 7 ఎకరాలు లేక 100 లేక 120 బస్తాల కుప్పను తేలికగా నూర్చి పెడుతుంది. పెద్దదైతే 25, 30 ఎకరాల కుప్పను బహు తేలికగా లాగేస్తుంది. చిన్నది 7 పళ్ళ కట్టి వేటలతో 10 గంటల పైచిలుకే 12 ఎకరాల దుక్కి దున్నుతుంటుంది. 2 నాగళ్ళు నెట్టుతో ఆ 10 గంటలలోనే 4, 5, ఎకరాలు దున్నుతుంటుంది. 8 అం. పైచుతో సీరుకూడా లాగిపెడుతుంటుంది. రోడ్డుమీద 3, 4 టన్నులవరకు బరువు లాగుతుంటుంది. పెద్దదయితే 10 టన్నులు లాగుతుంది. చిన్నది 2 గంటలలో 1 ఎకరం దమ్ముచేస్తుంది. వెనుకకు, ముందుకు కూడా ఒకే స్పీడుతో పోతుంది. దంపడుక్కొని యిది ఫస్టుగా పనికివస్తుంటుంది. ఇన్నిరకాల ఉపయోగాలు కనపడుతున్న మరో కంపెనీ ట్రాక్టరు యిన్ని పనులు చేసేది యింత చౌకలో నాకు కన్పించుటలేదండీ!

రా: అరే! ఏమిటిదంతా పొగడ్తా లేక నిజమా?

భూ: ఏమయ్యో నాకేమైనా కమీషన్ వస్తుందనుకున్నావా? నేను ఆ ట్రాక్టర్లను చూచేటప్పుడు అలాంటి దానిని కొని వాడుతున్న ఒకపెద్దమనిషి అక్కడికి వచ్చాడు. ఆయనతోకూడా మాట్లాడాను. ఈ ట్రాక్టరుతోపాటు (1) హైడ్రాలిక్ పంపు & లిఫ్ట్, (2) ఓ. టి. ఓ. & టెల్ పుల్లీ, (3) పెట్రోల్ స్టార్టింగ్, (4) గంటలచొప్పు మీటరు, (5) మూడు లైట్లు, (6) రివర్సిబుల్ స్టీరింగ్ & గేర్‌బాక్స్, (7) గ్రౌండ్ క్లియరెన్స్ ఎడ్జస్టబుల్, (8) డ్రైవర్స్ కెనోపీ, (9) సెట్ ఆఫ్ స్పేర్స్ & టూల్స్. ఈ వస్తువులుకూడా యిస్తారట. అయినా నన్ను వాగిస్తున్నావుకాని నీవేమైనా డ్రీయలో కొనేదివుందా? అర్డరిస్తే కనీసం 15 రోజులైనా పడుతుంది విజయవాడ రావటానికి. వెంటనే నిర్ణయించుకోకపోతే సమయానికి నీకు ట్ర